రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9696571571

నేటి
ప్రతి క్షణం - ప్రజల కోసం
శుభోదయ
తెలుగు దినపత్రిక

hmda | TS RERA | SBI APPROVED | T4 HOMES
Ultra Luxurious 4BHK Villas
Gated Community

30 Villas | 2750Sft To 3610Sft | ₹ 6,999/- Per Sft
Starting From
₹ 6,999/- Per Sft.
Gundlapochampally
North Hyderabad
ORR
Call Now +91 96965 71571
G+2 4BHK Villas
RERA Number : P02200006470

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 200, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 శుక్రవారం - 11 - అక్టోబర్ - 2024 , వెల రూ.2/-

50 ఏళ్లుగా ఎండిపోయి ఉన్న సరస్సులో నిలిచిన నీళ్లు

మొరాకోలో సెప్టెంబర్ నెలలో భారీ తుపాను

రెండు రోజుల్లోనే భారీ వర్షపాతం నమోదు

50 ఏళ్లుగా నిండిపోయి ఉన్న సరస్సు ఇరికీలోకి చేరిన నీళ్లు

మోదీ నాకు మంచి మిత్రుడు... చాలా మంచి మనిషి

మోదీ కంటే ముందు భారత్ అస్థిరంగా ఉండేదని వ్యాఖ్య

హౌడీ, మోదీ కార్యక్రమానికి మంచి ఆదరణ లభించిందని గుర్తు చేసుకున్న ట్రంప్

భారత్‌ను బెదిరించిన ధోరణితో మాట్లాడితే మోదీలో మార్పు కనిపిస్తుందని వ్యాఖ్య

వీడ్కోలు మిత్రమా.. రతన్ టాటా మృతి పట్ల
మాజీ ప్రేయసి ఎమోషనల్ పోస్ట్

'మీరు ఇక లేరని అంటున్నారు. ఆ లోటు భరించడం చాలా కష్టం..

దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటా మరణం యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది

రతన్ టాటా అసాధారణమైన వ్యక్తి: ప్రధాని మోదీ

"రతన్ టాటాజీ దూరదృష్టి గల వ్యాపార నాయకుడు, దయగల ఆత్మ, అసాధారణమైన వ్యక్తి. అతను భారతదేశంలోని పురాతన, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వాన్ని అందించారు. ఆయన వినయం, దయ, మన సమాజాన్ని మెరుగుపరచాలనే అచంచలమైన నిబద్ధతకు కృతజ్ఞతలు. చాలా మందికి ఆయన ఆప్తుడయ్యారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అలాగే తాను గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలోనూ రతన్ టాటాను కలిసిన సందర్భాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

దివికేగిన దిగ్గజం

రతన్ టాటా మృతి పట్ల ప్రధాని మోదీ, తెలుగు రాష్ట్రాల సీఎంల సంతాపం

రతన్ టాటా దూరదృష్టి గల వ్యాపార నాయకుడు, అసాధారణమైన వ్యక్తి అన్న మోదీ

నిజమైన మానవతావాదిని కోల్పోయామన్న చంద్రబాబు

టాటా జీవితం వినయం, విజయంతో కూడిన అసాధారణ ప్రయాణమన్న రేవంత్

ఢిల్లీ: వ్యాపార దిగ్గజం రతన్ టాటా మృతి పట్ల వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆయన మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయనను కలిసిన సందర్భాలను ప్రధాని గుర్తు చేసుకున్నారు.

నిజమైన మానవతావాదిని కోల్పోయాం: చంద్రబాబు

"రతన్ టాటా మాదిరి దార్శనికత, చిత్తశుద్ధితో ఈ ప్రపంచంపై చిరస్థాయి ముద్ర వేసిన వారు చాలా తక్కువ మంది ఉన్నారు. ఈ రోజు మనం కేవలం ఒక వ్యాపార టైకూన్‌నే కాదు, నిజమైన మానవతావాదిని కోల్పోయాం. ఈరోజు ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ, పరిశ్రమ, దాతృత్వం విషయంలో తరాలకు ఎప్పటికీ స్ఫూర్తినిచ్చే, దేశ నిర్మాణానికి ఆయన చేసిన విశేషమైన సహకారాన్ని కూడా గుర్తుచేస్తున్నాను. ఆయన ప్రియమైన వారికి, టాటా గ్రూప్‌కు ప్రగాఢ సానుభూతి" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

ఆయన స్ఫూర్తి మనకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుంది: తెలంగాణ సీఎంఓ

"భారతదేశపు గొప్ప పారిశ్రామికవేత్తలలో ఒకరైన రతన్ టాటా మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేసినట్లు తెలంగాణ సీఎంఓ ట్వీట్ చేసింది. భారతదేశ కార్పొరేట్ ప్రపంచంలో దూరదృష్టి గల నాయకుడు, మానవతావాది. టాటా జీవితం వినయం, విజయంతో కూడిన అసాధారణ ప్రయాణం. ఆయన అసాధారణ నాయకత్వంలో టాటా బ్రాండ్ అసమానమైన ఎత్తులకు ఎదిగింది. ప్రతి భారతీయుడుని గర్వంతో నింపింది. భారతదేశాన్ని ప్రపంచ పారిశ్రామిక శక్తిగా మార్చడంలో ఆయన చేసిన సాటిలేని కృషి చెరగని ముద్ర వేసింది.

రతన్ టాటా వ్యాపార శ్రేష్ఠత, అచంచలమైన నీతి, సామాజిక నిబద్ధత అనేవి రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తాయి. ఆయన మరణంతో భారతదేశం ఒక గొప్ప పారిశ్రామికవేత్తను మాత్రమే కాకుండా నిజమైన సేవా స్ఫూర్తిని, సమగ్రతను మూర్తీభవించిన ప్రియమైన కుమారుడిని కోల్పోయింది. ఆయనలాంటి వ్యక్తి మరొకరు ఉండరు. టాటా కుటుంబానికి మరియు ఈ అపారమైన నష్టానికి సంతాపం వ్యక్తం మిగతా..2లో



దివికేగిన పారిశ్రామిక వ్యక్త దిగ్గజం



నమ్మలేకపోతున్నా..: ఆనంద్ మహీంద్రా

పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా.. 'రతన్ టాటా లేకపోవడాన్ని నేను అంగీకరించలేను' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. "భారతదేశ ఆర్థిక వ్యవస్థ చారిత్రాత్మక పురోగతికి చేరువలో ఉంది. మనం ఈవేళ వున్న స్థితికి రతన్ జీవితం, ఆయన కృషి చాలా పెద్ద సహకారం అందించాయి. అందువల్ల, ఈ సమయంలో ఆయన మార్గదర్శకత్వం మరింత అమూల్యమైంది. ఆయన నిష్క్రమణ తర్వాత, మనం చేయగలిగేదల్లా ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడమే. మహోన్నతుడికి వీడ్కోలు. మిమ్మల్ని మరిచిపోలేము. ఎందుకంటే లెజెండ్స్ ఎప్పటికీ గతించరు... ఓం శాంతి" అని ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు.

ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం!

- ఏపీలో కొత్త మద్యం దుకాణాలకు వెల్లువెత్తిన దరఖాస్తులు..
- బుధవారం రాత్రి వరకు వచ్చిన మొత్తం దరఖాస్తులు 57,709
- ఫీజు రూపంలో ప్రభుత్వ ఖజానాకు రూ. 1154. 18 కోట్ల ఆదాయం
- దరఖాస్తుకు మరో రెండు రోజుల అవకాశం
- మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉందన్న ఎక్సైజ్ అధికారులు

ఏపీకి రూ. 7211 కోట్లు
తెలంగాణకు రూ.3745 కోట్లు..!

- తెలుగు రాష్ట్రాలకు ప్రధాని మోడీ దసరా కానుక

- కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల
- అన్ని రాష్ట్రాలకు కలిపి లక్షా 78 వేల కోట్లను విడుదల
- రాబోయే పండుగల సీజన్ దృష్ట్యా, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి, వారి అభివృద్ధి/సంక్షేమ సంబంధిత వ్యయాలకు ఆర్థిక సహాయం చేయడానికి ముందస్తు వాయిదాలు విడుదల

ఢిల్లీ: తెలుగు రాష్ట్రాలకు ప్రధాని మోడీ దసరా కానుక ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాలకు కూడా పన్నుల వాటాను విడుదల చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం ఏపీ, తెలంగాణ తమకు పన్నుల్లో రావాల్సిన వాటాను అందుకోబోతున్నాయి. మిగతా..2లో

మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం పిటిషన్ దాఖలు చేసిన కేటీఆర్

కొండా సురేఖపై కేటీఆర్ తరపు న్యాయవాది ఉమా మహేశ్వర్ రావు కోర్టులో పిటిషన్ దాఖలు

ప్రతిష్టను దెబ్బతీసేలా కొండా సురేఖ వ్యాఖ్యానించారు

బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌లను కేటీఆర్ సాక్షులుగా పేర్కొన్నారు.

సొంతకాళ్లపై నిలబడాలి..

- ఎవరు ఎంత సాయం చేసినా.. మన కాళ్లపై మనం నిలదొక్కుకోవాలి
- చంద్రబాబు వ్యాఖ్యల బ్యాక్‌గ్రౌండ్ ఇదే..!
- చంద్రబాబు పర్యటనలో కేంద్ర మంత్రి కుమార స్వామితో భేటీఅయినా.. తన చేతుల్లో ఏమీ లేదేని.. అంతా మోడీదేనని తేల్చి చెప్పారు
- మేం చేయాల్సినంతా చేస్తున్నాం. కానీ, విశాఖ ఉక్కు తీవ్ర నష్టాల్లో ఉంది-

అమరావతి: సీఎం చంద్రబాబు ఏదైనా ఒక కామెంట్ చేశారంటే.. చాలా అర్థం ఉంటుంది. అసలు మీడియాతోనే మాట్లాడని మాజీ సీఎం జగన్ కంటే.. చంద్రబాబు వంద రెట్లు బెటర్. అయితే.. ఆయన తన మనసులోని మాటలను ఎక్కడా దాచుకోరు. చెప్పేస్తారు. కొన్ని కొన్నినేరుగా చెబితే.. మరికొన్నింటిని నర్మగర్భంగా కుండబద్దలు కొడతారు. అదే చంద్రబాబు వెరైటీ. తాజాగా కూడా చంద్రబాబు ఇలానే వ్యాఖ్యానించారు. కేంద్రం నుంచి నిధులు వచ్చే విషయంపై స్పందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్థానంలోమరెవరైనా ఉండి ఉంటే.. అసలు ఈ విషయాన్ని ప్రస్తావించేవారు కాదు. కానీ, చంద్రబాబు పైన చెప్పుకొన్నట్టుగా.. ఉన్నదిఉన్నట్టు చెప్పేశారు. కానీ, ఇక్కడే ఆయన ట్విస్టు ఇచ్చారు. - ఎవరు ఎంత సాయం చేసినా.. మన కాళ్లపై మనం నిలదొక్కుకోవాలి- అని చెప్పుకొచ్చారు. అంటే.. దీని వెనుక ముందు ఉన్న అర్థం.. కేంద్రంనుంచి అందే సాయం స్వల్పమేనని చెప్పకనే చెప్పుకొచ్చారు. గతంలో మాదిరిగా ఎదురు దాడి చేయకుండా ఆయన చాలా వ్యూహాత్మకంగా వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పార్టీకి మరో భారీ షాక్

- ఒంటరిగా బరిలోకి దిగి బొక్కాబోర్లా పడింది
- ఇండియా కూటమికి బీటలు.. స్వరం మార్చిన మిత్రపక్షాలు
- హర్యానాలో ఆప్‌తో పొత్తు పెట్టుకుని కాంగ్రెస్ బరిలోకి దిగి ఉంటే ఫలితాలు మరొలా ఉండేవి
- అక్కడ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే పార్టీ ముందస్తుగానే అనౌన్స్

ఢిల్లీ: హర్యానా సర్వేలన్నీ కాంగ్రెస్‌కే గెలుపు అవకాశాలు అని రిపోర్టులు ఇవ్వడంతో ఆ పార్టీ ఎక్కడలేని ఆశలు పెట్టుకుంది. ఫలితాల రోజు కూడా మొదట్లో ట్రెండింగ్ కాంగ్రెస్‌కు అనుకూలంగానే కొనసాగాయి. దాంతో కాంగ్రెస్ శ్రేణులంతా సంబరాల్లో మునిగాపోయారు. రౌండ్‌లు పెరుగుతున్న కొలదీ ఫలితాలు రివర్స్ అయ్యాయి. కంప్లీటుగా బీజేపీకి అనుకూలంగా వచ్చాయి. ఇక.. ఈ ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా ఖంగుతింది. ఫైనల్లీ హర్యానాలో అధికారం చేపట్టలేకపోయింది. బీజేపీనే హ్యాట్రిక్ విజయం సాధించింది. ముందు నుంచి హర్యానాలో తామే గెలుస్తున్నామని నమ్మకం పెట్టుకున్న కాంగ్రెస్ ఫలితాలు చేదు మిగిల్చడంతో ఆ పార్టీ నేతలు ఏవేవో ఆరోపణలు కూడా చేశారు. ఫలితాలను సరిగా లెక్కించలేదని, ఈవీఎంలలో లోపాలు ఉన్నాయంటూ ఆరోపించారు. కానీ.. వాటిని ఎన్నికల సంఘం ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలని తేల్చిచెప్పింది. ఇప్పటికే హర్యానా ఫలితాలతో సతమతం అవుతున్న కాంగ్రెస్ పార్టీకి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మరో భారీ షాక్ తగిలింది. ఈ సారి మిత్రపక్షాల నుంచి ఆ సెగను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఒక్కో ప్రాంతీయ పార్టీ జాతీయ పార్టీపై విమర్శలు చేయడం ప్రారంభించాయి. ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ అవకాశవాద ధోరణితో వ్యవహరిస్తున్నదని ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు ఆరోపిస్తున్నాయి. హర్యానాలో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నా

మోదీ నాకు మంచి మిత్రుడు... చాలా మంచి మనిషి

ఢిల్లీ: అమెరికా మాజీ అధ్యక్షుడు, రెండోసారి బరిలో నిలిచిన డొనాల్డ్ ట్రంప్ ప్రధాని నరేంద్రమోదీపై ప్రశంసలు కురిపించారు. ఓ కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్ మోదీ తనకు మంచి మిత్రుడు అన్నారు. ఆయన మంచి మనిషి అని కితాబునిచ్చారు. అతను చాలా గొప్పవాడు అన్నారు. ఆయన ప్రధాని కావడం కంటే ముందు భారత్ అస్థిరంగా ఉండేదని వ్యాఖ్యానించారు. 2019లో నిర్వహించిన 'హౌడీ, మోదీ' కార్యక్రమానికి మంచి ఆదరణ లభించిందని గుర్తు చేసుకున్నారు. ప్రధాని మోదీతో పలుమార్లు వేదికను పంచుకున్నట్లు చెప్పారు. ఎవరైనా భారత్ పట్ల బెదిరించిన ధోరణితో మాట్లాడితే మోదీలో స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు.

సహారా ఎడారిలో వరదలు..

50 ఏళ్లుగా ఎండిపోయి ఉన్న సరస్సులో నిలిచిన నీళ్లు

సహారా ఎడారి: సహారా ఎడారిలో వరదలు.. వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా ఇది నిజం. సెప్టెంబర్ నెలలో ఒక రెండు రోజులు కురిసిన విపరీతమైన వర్షాలు మొరాకోలోని సహారా ఎడారిలో వరదలను సృష్టించాయి. ఎంతగా అంటే ఎడారిలో గత 50 ఏళ్లుగా ఎండిపోయి ఉన్న 'ఇరికీ' సరస్సులో నీళ్లు నిలిచాయి. ఏడాది మొత్తంలో నమోదయ్యే వర్షపాతం కేవలం 2 రోజుల్లోనే కురవడం ఈ పరిస్థితికి దారితీసింది. ఇరికీ సరస్సు జగోరా, టాటా ప్రాంతాల మధ్య ఉంది. గత 50 సంవత్సరాలుగా ఎండిపోయి ఉంది. భారీ వర్షాలతో నిండిపోయినట్టు నాసా ఉపగ్రహాల చిత్రాలలో స్పష్టంగా కనిపించింది. ఈ సరస్సు మాత్రమే కాకుండా ఎడారిలోని మరికొన్ని శుష్క ప్రాంతాల్లో కూడా నీళ్లు నిలిచాయి. ఈ ఏడాది సెప్టెంబరులో కురిసిన వర్షాలు కొన్ని దశాబ్దాల కాలంలో అత్యధికమని మొరాకో ప్రభుత్వం తెలిపింది. ముఖ్యంగా దేశ ఆగ్నేయ భాగంలో ఉన్న రబాత్ అనే గ్రామంలో ఒక రోజులోనే ఏకంగా 4 అంగుళాల మేర వర్షం కురిసిందని వివరించింది. మెర్జొగా అనే గ్రామంలో కూడా భారీ వర్షపాతం నమోదైందని తెలిపింది. సాధారణంగా ఏడాది మొత్తం కలిపి 10 అంగుళాల వర్షపాతం మాత్రమే నమోదవుతుంది. అలాంటి ఇంత తక్కువ సమయంలో భారీ వర్షం నమోదవడం పట్ల స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నాయి. పెద్ద ఎత్తున తరలివెళ్లి ఎడారిలో నీటిని వీక్షిస్తున్నారు. వరుసగా ఆరు సంవత్సరాల కరవు తర్వాత ఈ భారీ వర్షం పడిందని చెబుతున్నారు. ఇంత తక్కువ సమయంలో ఈ స్థాయి వర్షం కురిసి 30 నుంచి 50 సంవత్సరాలు అయిందని మొరాకో మెటియోరాలజీ జనరల్ డైరెక్టరేట్ హౌసిన్ యూబెట్ తెలిపారు. గాలిలో తేమ పెరిగిందని, దేశ వాతావరణంపై సంవత్సరాల తరబడి ప్రభావం చూపుతుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో భారీ తుపాను ప్రభావంతో రిజర్వాయర్లు రికార్డు వేగంతో నిండాయని, స్థానికులకు అదనపు నీటి వనరులను సమకూర్చాయని హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలు కరవును దూరం చేయడంలో ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయనేది చూడాల్సి ఉందని అన్నారు. మరోవైపు భారీ తుపాను మొరాకోతో పాటు పక్కనే ఉన్న అల్జీరియాపై ప్రభావం చూపింది. రెండు దేశాల్లో కలిపి 20 మంది చనిపోయారు. పంటలు కూడా దెబ్బతిన్నాయి.

వీడ్కోలు మిత్రమా.. రతన్ టాటా మృతి పట్ల

మాజీ ప్రేయసి ఎమోషనల్ పోస్ట్

ఢిల్లీ: దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటా మరణం యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. రతన్ టాటా మృతిపట్ల సినీ, రాజకీయ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రతన్ టాటా మరణం పట్ల ఆయన మాజీ ప్రేయసి, బాలీవుడ్ నటి సిమి గరెవాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'మీరు ఇక లేరని అంటున్నారు. ఆ లోటు భరించడం చాలా కష్టం.. వీడ్కోలు మిత్రమా' అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు . ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటి అయిన సిమి గరెవాల్ గతంలో రతన్ టాటాతో ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. రతన్ టాటాతో సన్నిహితంగా మెలిగినట్లు తెలిపారు. ఆ తర్వాత విడిపోయామని, అప్పటి నుంచి మంచి స్నేహితులుగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు.

మంత్రి కొండా సురేఖపై

పరువు నష్టం పిటిషన్ దాఖలు చేసిన కేటీఆర్

హైదరాబాద్ : నాంపల్లి ప్రత్యేక కోర్టులో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం పిటిషన్ దాఖలు చేశారు. కొండా సురేఖపై కేటీఆర్ తరపు న్యాయవాది ఉమా మహేశ్వర్ రావు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన ప్రతిష్టను దెబ్బతీసేలా కొండా సురేఖ వ్యాఖ్యానించారని కేటీఆర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌లను కేటీఆర్ సాక్షులుగా పేర్కొన్నారు.

ఇప్పటికే కొండా సురేఖకు లీగల్ నోటీసులు.. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తన పట్ల చేసిన అడ్డగోలు వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. తనకు సంబంధం లేని ఫోన్ ట్యాపింగ్‌పై అసత్యాలు మాట్లాడరని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌తో పాటు నాగచైతన్య, సమంత విడిపోవడానికి ప్రధాన కారణం కేటీఆర్ అంటూ దుర్వేశపూర్వక వ్యాఖ్యలు చేశారని, కేవలం తన గౌరవానికి, ఇమేజ్‌కి భంగం కలిగించాలనే లక్ష్యంతోనే అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ లీగల్ నోటీసుల్లో పేర్కొన్నారు. కేవలం రాజకీయ కక్షతో, రాజకీయ ప్రయోజనాల కోసం తన పేరును కొండా సురేఖ వాడుకుంటున్నారని.. మహిళ అయిఉండి సాటి మహిళ పేరును, సినిమా నటుల పేరును వాడుకొని వారి వ్యక్తిత్వ హననానికి కూడా పాల్పడడం దురదృష్టకరమన్నారు. అసలు తనకు సంబంధమే లేని ఫోన్ టాపింగ్, ఇతర అంశాలపైన కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలు అసత్యపూరితమని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఒక మంత్రిగా కొండా సురేఖ తన మంత్రి హోదాను దుర్వినియోగం చేశారన్నారన్నారు. ఎలాంటి సాక్షాలు లేకుండా కొండా సురేఖ చేసిన అసత్య పూరిత వ్యాఖ్యలు, దురుద్దేశ పూరిత మాటలు మీడియా, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమయ్యాయని.. ఎలాంటి సాక్ష్యాధారాలు చూపించకుండా అడ్డగోలుగా మాట్లాడిన కొండ సురేఖ ఒక మంత్రి అని, ఆమె చేసిన వ్యాఖ్యలను సాధారణ ప్రజలు నిజాలుగా భ్రమపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రిగా తన సహచర అసెంబ్లీ సభ్యుడనే సోయి లేకుండా మాట్లాడడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. గతంలో ఇవే అడ్డగోలు మాటలు మాట్లాడిన కొండా సురేఖకు ఏప్రిల్‌లో నోటీసులు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. అబద్ధాలు, అసత్యాలు దురుద్దేశపూర్వకంగా మాట్లాడినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి దురుద్దేశపూర్వక, చిల్లర మాటలు మాట్లాడవద్దని హెచ్చరించారు. 24 గంటల్లోగా క్షమాపణ చెప్పకుంటే చట్ట ప్రకారం పరువు నష్టం దావాను వేయడంతో పాటు క్రిమినల్ కేసు వేస్తామని కేటీఆర్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం!

అమరావతి: ఏపీ ప్రభుత్వం ఇటీవల కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా కొత్త మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఇక ఒక్కో దరఖాస్తుకు నాన్ రిఫండబుల్ ఫీజు కింద రూ.2లక్షలు వసూలు చేస్తోంది. దీంతో ఏపీ సర్కార్ ఖజానాకు భారీ ఆదాయం వచ్చి చేరింది. బుధవారం రాత్రి వరకు మొత్తం 57,709 దరఖాస్తులు రాగా.. ఫీజు రూపంలో రూ. 1154. 18 కోట్ల ఆదాయం సమకూరింది. ఇవాళ, రేపు కూడా దరఖాస్తులకు అవకాశం ఉంది. దీంతో మరో 40వేల వరకు దరఖాస్తులు రావొచ్చని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా వత్సవాయిలో రెండు దుకాణాలకు అత్యధికంగా 217 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అలాగే అత్యధికంగా ఎన్‌టీఆర్ జిల్లాలో 4,420, ఏలూరులో 3,843, విజయనగరంలో 3,701 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,396 దుకాణాలు ఉన్నాయి. ఇక వచ్చిన దరఖాస్తుల నుంచి లాటరీ తీసి, దుకాణదారులను ఎంపిక చేస్తారు. 16 నుంచి దుకాణాలను కేటాయిస్తామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఆ రోజు నుంచే కొత్త మద్యం పాలసీ అమలులోకి వస్తుంది.

హైడ్రాతో రేవంత్ పులి స్వారీ ?

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చెరువుల్ని, ఇతర జనవనరుల్ని కాపాడేందుకు తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రా పేరుతో ఓ సంస్థను ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపిస్తోంది. హైడ్రా ఏర్పాటు ఉద్దేశం చాలా మందికి తెలియక ముందే హైదరాబాద్ పరిధిలో చాలా నిర్మాణాలు నేలకొరిగాయి. వీటిలో దశాబ్దాల క్రితం అన్ని అనుమతులతో కట్టుకున్నవి చాలానే ఉన్నాయి. అలాగే పేదల ఇళ్లూ ఉన్నాయి. దీంతో కాంగ్రెస్ సర్కార్ ఆత్మరక్షణలో పడాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో హైడ్రా కూల్చివేతల ప్రభావం ఎలా ఉండబోతోందన్నది ఓసారి చూద్దాం.. మహానగరమైన హైదరాబాద్ చిన్న వర్షం పడితే చాలు మునిగిపోయే పరిస్థితుల్లో ఉంది. ప్రభుత్వాలు మారుతున్నా, అధికారులు మారుతున్నా ఏమార్పూ లేకుండా దశాబ్దాలుగా ఇదే తీరు. దీన్ని మార్చాలంటే గట్టి నిర్ణయాలు తీసుకోక తప్పని పరిస్థితి. ఇందులో నుంచి తెరపైకి వచ్చిందే హైడ్రా. రాజకీయ ప్రయోజనాల కోసం దశాబ్దాలుగా నేతలు పట్టించుకోకుండా వదిలేసి, లేకపోతే ప్రోత్సహించిన అక్రమ కట్టడాలపై హైడ్రా ఇప్పుడు విరుచుకుపడుతోంది. దీంతో వీరంతా హైకోర్టుకు క్యూ కట్టారు. హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై హైడ్రా ప్రారంభంలో అడ్డు చెప్పలేదు. కానీ రోజులు గడిచే కొద్దీ బాధితులు లేవనెత్తుతున్న విధానపరమైన లోపాలు హైకోర్టును సైతం ఆలోచనలో పడేశాయి. ముఖ్యంగా అన్ని అనుమతులు తీసుకుని ఎప్పుడో కట్టుకున్న ఇళ్లను, అప్పటి నుంచీ అన్ని పన్నులు చెల్లిస్తున్న తమ ఇళ్లను ఎలా కూల్చేస్తారంటూ బాధితులు అడుగుతున్న ప్రశ్నలకు హైకోర్టు వద్ద కూడా సమాధానం లేదు. దీంతో సహజంగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు అక్షింతలు మొదలయ్యాయి. హైడ్రా కూల్చివేతలు మొదలుపెట్టినప్పుడు సమర్థించిన హైకోర్టు.. ఆ తర్వాత నిబంధనలు ఉల్లంఘించి సెలవు దినాల్లో సైతం చేపడుతున్న కూల్చివేతల్ని, స్టే ఉన్నా పట్టించుకోకుండా ముందుకెళ్తున్న విధానాల్ని మాత్రం తీవ్రంగా తప్పుబట్టింది. అమీన్ పూర్ ప్రాంతంలో సెలవు రోజుల్లో చేపట్టిన కూల్చివేతలపై హైడ్రా పూర్తిగా ఇరుకునపడింది. నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, వివరణ తీసుకున్నాక పని దినాల్లో జరగాల్సిన కూల్చివేతలపై హైడ్రా దూకుడును హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. దీనిపై హైడ్రా కమిషనర్ తో పాటు అమీన్ పూర్ ఎమ్మార్వోను సైతం హైకోర్టు మందలించింది. హైడ్రా కూల్చివేతలు మొదలైనప్పుడు నగరంలో చెరువుల్ని పునరుద్ధరిస్తున్నారని జనం మెచ్చుకున్నారు. క్రమంగా వారి ఆర్తనాదాలు, వారు లేవనెత్తుతున్న ప్రశ్నలు సోషల్ మీడియాను కమ్మేశాయి. దీంతో అన్ని వర్గాలు బాధితులపై సానుభూతి చూపడం మొదలుపెట్టేశాయి. ఇవన్నీ అంతిమంగా కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తీవ్ర నష్టం మిగిల్చేలా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చాక ఉచిత హామీల్ని అమలు చేయడంలో విఫలమవుతున్న కాంగ్రెస్ కు ఇప్పుడు వాటిని మించి హైడ్రా కూల్చివేతల వ్యవహారం ఇబ్బందికరంగా మారుతోంది. జనం వీటిని అంత త్వరగా మర్చిపోకపోవచ్చు. హైడ్రా కూల్చివేతలు చేపడుతున్న ప్రాంతాలన్నీ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిన సీట్ల పరిధిలోకే వస్తున్నాయి. కాంగ్రెస్ కు ఆయా ప్రాంతాల్లో పట్టులేదు. దీంతో హైడ్రా కూల్చివేతల వ్యవహారం రాజకీయంగా బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ ను టార్గెట్ చేసిందేనా అన్న చర్చ జరుగుతోంది. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రాబోయే రోజుల్లో దీని ప్రాధాన్యం జనం గుర్తిస్తారని చెబుతున్నారు. జలవనరుల్ని అక్రమించుకున్న వారి వల్ల పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడిందన్నది వాస్తవమే అయినా దీన్ని సరిచేయడానికి ఇదొక్కటే మార్గమా అంటే ప్రభుత్వం వద్ద సమాధానం లేదు. అయినా రేవంత్ దూకుడుగానే ముందుకెళ్తున్నారు. దీంతో దీర్ఘకాలంలో రేవంత్ ఆశిస్తున్న ప్రయోజనంపై చర్చ జరుగుతోంది.

మొదటి పేజి తరువాయి

రతన్ టాటా అస్తమయం



టాటా కుటుంబానికి మరియు ఈ అపారమైన నష్టానికి సంతాపం వ్యక్తం చేస్తున్న అసంఖ్యాక భారతీయులకు ముఖ్యమంత్రి తన హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నారు. రతన్ టాటా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆయన స్ఫూర్తి మనకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుంది" అని తెలంగాణ సీఎంఓ తన ట్వీట్‌లో పేర్కొంది.

గడియారం టిక్ మనడం ఆగిపోయింది: హర్ష గోయెంకా

"గడియారం టిక్ మనడం ఆగిపోయింది. రతన్ టాటా సమగ్రత, నైతిక నాయకత్వం, దాతృత్వానికి ఒక వెలుగు వెలిగారు. ఆయన వ్యాపారంలోనూ, వెలుపలి ప్రపంచంలోనూ చెరగని ముద్ర వేశారు. ఆయన మన జ్ఞాపకాలలో ఎప్పటికీ చిరస్మరణీయంగానే ఉంటారు" అంటూ హర్ష గోయెంకా సంతాపం వ్యక్తం చేశారు.

రతన్ టాటా మరణంపై ముకేశ్ అంబానీ స్పందన ఇదే...

టాటా గ్రూపు గౌరవ చైర్మన్ రతన్ టాటా మరణంపై దేశవ్యాప్తంగా అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు, సామాన్యులు తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ కూడా స్పందించారు. రతన్ టాటా మరణం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రతన్ టాటా మరణం భారతదేశానికి దుఃఖ దినమని ఆయన అభివర్ణించారు. తనకు

వ్యక్తిగత నష్టమని విచారం వ్యక్తం చేశారు. రతన్ టాటాను దూరదృష్టి గల పారిశ్రామికవేత్తగా, పరోపకారిగా, ప్రియమైన స్నేహితుడిగా ముకేశ్ అంబానీ అభివర్ణించారు. దూరదృష్టి గల పారిశ్రామికవేత్తగా, దాతృత్వ నాయకుడిగా ఆయన చిరకాలం గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. టాటా కుటుంబానికి, టాటా గ్రూప్‌నకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. గ్లోబల్ స్థాయిలో భారత్ ఎదగడంలో రతన్ టాటా కీలక పాత్ర పోషించారని ముకేశ్ అంబానీ కొనియాడారు. దేశాభివృద్ధికి, దాతృత్వానికి ఎనలేని సహకారం అందించారని ప్రస్తావించారు. టాటా గ్రూప్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించి అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దారని మెచ్చుకున్నారు. సద్గుణవంతుడు, గొప్ప వ్యక్తి అయిన రతన్ టాటా పాటించిన విలువలు అందరికీ స్ఫూర్తినిస్తాయని ముకేశ్ అంబానీ అన్నారు.

రతన్ టాటా మరణం టాటా గ్రూప్‌కే కాకుండా ప్రతి భారతీయునికి పెద్ద నష్టమని ముకేశ్ అంబానీ అన్నారు. వ్యక్తిగత స్థాయిలో తనకు కూడా తీరని శోకాన్ని నింపిందని విచారం వ్యక్తం చేశారు. తాను ప్రియమైన ఒక స్నేహితుడిని కోల్పోయానని, ఆయన చర్య తనకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు.

భారతదేశం ఒక పుత్రుడిని కోల్పోయింది

రతన్ టాటా మరణంతో భారతదేశం తన అత్యంత విశిష్టమైన, దయాగుణం కలిగిన పుత్రుల్లో ఒకరిని కోల్పోయిందని ముకేశ్ అంబానీ అభివర్ణించారు. రతన్ టాటా భారతదేశాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని, ప్రపంచంలోకెల్లా అత్యుత్తమమైన వాటిని మన దేశానికి తీసుకొచ్చారని కొనియాడారు. టాటా గ్రూప్ చైర్మన్‌గా 1991లో బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి టాటా గ్రూప్‌ను 70 రెట్లు పెంచారని ముకేశ్ అంబానీ అన్నారు. "రిలయన్స్ కంపెనీ, నీతా అంబానీ, ఇతర అంబానీ కుటుంబం తరపున టాటా కుటుంబ సభ్యులకు, మొత్తం టాటా గ్రూపు సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. రతన్.. మీరెప్పుడూ నా హృదయంలో నిలిచే ఉంటారు" అని ఎక్స్ పోస్టులో ముకేశ్ అంబానీ పేర్కొన్నారు.

ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన రతన్ టాటా

దిగ్గజ పారిశ్రామికవేత్త, పలు టాటా గ్రూపు సంస్థల అధిపతి రతన్ టాటా (86) అనారోగ్యంతో కన్నుమూశారు. బుధవారం రాత్రి 11.30 గంటలకు ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తను టాటా సన్స్ గ్రూప్ చైర్మన్ ఎస్ చంద్రశేఖరన్ ధ్రువీకరించారు. సోమవారం నాడు వయోభారానికి సంబంధించిన పలు అనారోగ్య సమస్యల కారణంగా బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేరిన రతన్ టాటాను ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. అయితే రతన్ టాటా ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించడంతో చికిత్స పొందుతూనే కన్నుమూశారు. రతన్ టాటా 28 డిసెంబర్ 1937న నావల్ టాటా-సోనీ టాటా దంపతులకు జన్మించారు. విదేశాల్లో చదువు పూర్తయిన తర్వాత రతన్ టాటా మొదట టాటా గ్రూప్ కంపెనీ టాటా ఇండస్ట్రీస్‌లో అసిస్టెంట్‌గా చేరారు. రతన్ టాటా 1991లో 'టాటా సన్స్' చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1991 మార్చి నుంచి డిసెంబర్ 2012 వరకు టాటా సన్స్ చైర్మన్‌గా రతన్ టాటా.. టాటా గ్రూప్‌ను నడిపించారు. 1996లో టెలి కమ్యూనికేషన్స్ కంపెనీ అయిన టాటా టెలిసర్వీసెస్‌ను, 2004లో ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ని ప్రారంభించి పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక అడుగులు వేశారు. టాటా గ్రూప్ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో రతన్ టాటాది కీలక పాత్ర. రతన్ టాటా నాయకత్వంలో టాటా గ్రూప్స్ సంస్థ 100 బిలియన్ డాలర్ల విలువైన ప్రపంచ వ్యాపార సామ్రాజ్యంగా ఉన్నత శిఖరాలకు ఎదిగింది. దిగ్గజ పారిశ్రామికవేత్తగానే కాకుండా రతన్ టాటా అంతకుమించి గొప్ప మానవతావాది కూడా. రతన్ టాటా సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్‌ను స్థాపించారు. రతన్ టాటా సంపాదించిన లాభాల్లో దాదాపు 60 నుంచి 65శాతం దాతృత్వ ప్రయోజనాల కోసం విరాళంగా అందజేశారు. 2008లో రతన్ టాటాను భారత ప్రభుత్వం దేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఆయన మరణవార్త తెలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలియజేశారు.

ఇలాంటిది చంద్రబాబుకే సాధ్యమవుతోంది

అమరావతి: ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు లాగా ప్రజల్ని మోసం చేసి, అబద్ధాల హామీలు ఇచ్చి, అధికారంలోకి రావడం వైసీపీకి చేత కాలేదని అన్నారు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. ఇలాంటిది చంద్రబాబుకే సాధ్యమవుతోందని అన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వ 4 నెలల పాలనపై స్పందించిన జగన్.. ఇచ్చిన హామీలు నెరవేర్చట్లేదనీ, లక్షన్నర పెన్షన్ లబ్దిదారులను తొలగించారనీ, ఇంటింటికీ సరుకులు చేరవేసే విధానాన్ని ఎత్తేశారనీ.. ఇలా చాలా అంశాలపై ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రేపల్లె నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలతో జగన్ సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చరిస్తూ కష్టాలు కొత్తేమీ కాదు అన్నారు. రాజకీయాల్లో కష్టాలు శాశ్వతం కాదు అన్నారు. తనను 16 నెలలు జైల్లో పెడితే.. ప్రజలు సీఎంగా చెయ్యలేదా అన్న జగన్.. ధైర్యంగా ఉండాలని నేతలకు భరోసా ఇచ్చారు. ఏపీలో రెడ్ బుక్ పాలన కొనసాగుతోందన్న జగన్.. తాము ఐదేళ్ల పాటూ, గర్వంగా తలెత్తుకునేలా పరిపాలన చేశామని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన పనులు ప్రతి ఇంట్లో ఉన్నాయన్న జగన్.. ఆ పనులను ప్రతి ఇంటికీ వెళ్లి గర్వంగా చెప్పుకోగలం అన్నారు. మేనిఫెస్టోలో చెప్పినవి చెప్పినట్లే చేశామన్న జగన్.. ప్రజలకు ఇచ్చిన మాటలను నెరవేర్చామన్నారు. ప్రతినెలా క్రమం తప్పకుండా బటన్ నొక్కి పారదర్శకంగా పథకాలను అమలు చేశామనీ, లబ్దిదారులకు వాటి ప్రయోజనాలను పూర్తిగా అందించామన్న జగన్... ఒక్క వైసీపీ ప్రభుత్వం మాత్రమే ఇలా చేయగలిగింది అన్నారు. వివక్ష, పక్షపాతం లేకుండా, వైసీపీకి ఓటు వెయ్యని వారికి కూడా పథకాలను ఇచ్చామన్న జగన్.. చంద్రబాబు తాను దిగిపోయేనాటికి రూ.21వేల కోట్ల కరెంటు బిల్లులను కంపెనీలకు చెల్లించలేదు అని తెలిపారు. కరోనా కాలంలోనూ ప్రజలను ఆదుకున్నామన్న జగన్.. సాకులు చెప్పలేదు అన్నారు. నేరుగా లబ్దిదారుల అకౌంట్లలోనే పథకాల మనీ వేశామన్నారు. లంచాలు లేకుండా పాలించామన్నారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చామన్నారు. చంద్రబాబులా అబద్ధాలు ఆడలేకపోయామనీ, చంద్రబాబు అబద్ధాలతో పోటీపడలేకపోయామనీ చెప్పిన జగన్.. ఇవాళ చంద్రబాబు.. ప్రజలముందుకు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. పిల్లలు రూ.15వేలు, మహిళలు రూ.18వేలు, పెద్దవాళ్లు రూ.48వేల గురించి అడుగుతారని అన్నారు. హద్దుల్లేని అవినీతి జరుగుతోందనీ, లిక్కర్ సిండికేట్ నడుపుతున్నారనీ, ఇసుక రవాణాకి కూడా ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఈసారి చంద్రబాబుకి సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరన్న జగన్.. మంచివైపే దేవుడు ఉంటాడని అన్నారు.

ఏపీకి రూ. 7211 కోట్లు తెలంగాణకు రూ.3745 కోట్లు..!

State-wise distribution of Net Proceeds of Union Taxes and Duties for October, 2024

Sl. No	Name of State	Total (₹ Crore)
1	ANDHRA PRADESH	7,211
2	ARUNACHAL PRADESH	3,131
3	ASSAM	5,573
4	BIHAR	17,921
5	CHHATTISGARH	6,070
6	GOA	688
7	GUJARAT	6,197
8	HARYANA	1,947
9	HIMACHAL PRADESH	1,479
10	JHARKHAND	5,892
11	KARNATAKA	6,498
12	KERALA	3,430
13	MADHYA PRADESH	13,987
14	MAHARASHTRA	11,255
15	MANIPUR	1,276
16	MEGHALAYA	1,367
17	MIZORAM	891
18	NAGALAND	1,014
19	ODISHA	8,068
20	PUNJAB	3,220
21	RAJASTHAN	10,737
22	SIKKIM	691
23	TAMIL NADU	7,268
24	TELANGANA	3,745
25	TRIPURA	1,261
26	UTTAR PRADESH	31,962
27	UTTARAKHAND	1,992
28	WEST BENGAL	13,404

మొదటి పేజి తరువాయి

అసలే నిధుల కొరతతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాలకు ఇది పండుగ వేళ కేంద్రం శుభవార్తగా భావిస్తున్నారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఏడాది పొడవునా వసూలయ్యే పన్నుల్లో రాష్ట్రాలకు కేంద్రం నిబంధనల ప్రకారం తమ వాటాను ఉంచుకుని మిగిలింది ఇవ్వాల్సి ఉంటుంది. వీటిని దశల వారీగా కేంద్రం విడుదల చేస్తుంటుంది. దీని ప్రకారం అన్ని రాష్ట్రాలకు కలిపి లక్షా 78 వేల కోట్లను విడుదల చేస్తోంది. ఇందులో ఏపీకి రూ.7221 కోట్లు పన్నుల వాటాగా విడుదల చేశారు. అలాగే తెలంగాణకు రూ.3745 కోట్లను పన్నుల వాటాగా విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాల్సిన రూ.1,78,173 కోట్ల పన్ను పంపిణీనీ విడుదల చేసిందని, ఇందులో అక్టోబరు, 2024లో చెల్లించాల్సిన సాధారణ వాయిదాకు అదనంగా ఒక ముందస్త

అమ్మ అనుగ్రహం అంతామంచే జరుగుతుంది

టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 10 (నేటి శుభోదయ):అమ్మ అనుగ్రహం ఉంటే అంతా మంచే జరుగుతుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. జూలూరుపాడు మండలం మాచిన పేట, సుజాత నగర్ మండలం నర్సింహాసాగర్ లలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమములో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ దయతో అందరూ పాడి పంటలతో, సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులతో పాటుగా మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

దుర్గామాత అమ్మవారికి పూజలు నిర్వహించిన జర్పల ఫ్యామిలీ

భక్తిశ్రద్ధలతో శివకృష్ణ - లావణ్య దంపతుల పూజలు

అంగరంగ వైభవంగా బతుకమ్మ ఆటపాటలు

రాథోడ్ (నేటి శుభోదయ) బోనకల్ , అక్టోబర్ 10 :- బోనకల్ మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి బానోతు కొండ కాంప్లెక్స్ రోడ్డు లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక జర్పుల శివకృష్ణ లావణ్య దంపతులు అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ... ఎస్టి కాలనీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా కొనసాగుతున్నాయని, ప్రతి సంవత్సరం అమ్మవారి కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తూ కమిటీ వారు భక్తిశ్రద్ధలతో అమ్మవారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అలాగే తొమ్మిది రోజులు పాటు బతుకమ్మ ఆటపాటలతో మహిళ భక్తులు అలహరించారు. ఈ పూజ కార్యక్రమంలో శివకృష్ణ లావణ్య దంపతులకు ఫ్యామిలీ సభ్యులు.. జశ్విత, దుర్గ, రోజా, గోపమ్మ ,గౌతమ్, తులసి మరియు తదితర కుటుంబ సభ్యులు ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

ఇరువురు యువకులు మృతిచెందడం బాధాకరం

కుటుంబాలను ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఆదుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా **(నేటి శుభోదయ):** ప్రయోజకులై కుటుంబాన్ని ఆదుకోవాల్సిన యువకులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రోడ్డు

ప్రమాదంలో మృతిచెందిన పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన యువకులు బానోత్ సంతోష్ (24), గుగులోత్ మనోహర్ (22) మృతదేహాలకు గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులు, బంధువులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. యువకుల మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు ప్రమాదంలో మృతి చెంది తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ వ్యవస్థను పటిష్టం చేయాలని, ప్రధాన రోడ్లలు అందుకు సంబందించిన సిగ్నల్సును ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మృతిచెందిన యువకుల కుటుంబాలను ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఆదుకోవాలని కోరారు. ఆయనవెంట మనుబోతుల సత్యనారాయణ, లావుడ్య వినాయక్ తదితరులు వున్నారు.

పెళ్లి చేసుకోని రతన్ టాటా

సాధనాల వీరేంద్ర (కూకట్‌పల్లి)**(నేటి శుభోదయ):** పెళ్లి చేసుకోని రతన్ టాటా అత్యంత నిరాడంబరంగా జీవించిన రతన్ టాటా పెళ్లి చేసుకోలేదు. ముంబైలోని అత్యంత చిన్న ఇంట్లో ఆయన ఉండేవారు. తన టాటా సెడాన్ కారును ఆయనే నడిపేవారు. ప్రైవసీని ఎక్కువగా ఇష్టపడే ఆయన మీడియా ప్రచారానికి దూరంగా ఉండేవారు. తనతోపాటు పుస్తకాలను, సీడీలను, పెంపుడు కుక్కలను ఉంచుకునేవారు. 1970లలోనే ఆయన సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ ఆసుపత్రి, వైద్య కళాశాలకు శ్రీకారం చుట్టారు. విద్యా రంగానికి మరింత ప్రోత్సాహమిచ్చారు.

రతన్ టాటా మృతిపై మాజీ ప్రేయసి ట్వీట్



సాధనాల వీరేంద్ర, నేటి శుభోదయ (కూకట్‌పల్లి) అక్టోబర్ 10, 2024:పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మరణం పట్ల ఆయన మాజీ ప్రేయసి,బాలీవుడ్ నటి సిమి గరేవాల్ సంతాపం తెలిపారు. 'ఇక నువ్వు లేవని అంటున్నారు. ఇది భరించలేనిది. వీడ్కోలు నేస్తమా' అని ఆమె ట్వీట్ చేశారు. రతన్ టాటాతో తాను డేటింగ్ చేశానని, ఆ తర్వాత ఇద్దరం విడిపోయినట్లు 2011లో హిందుస్థాన్ టైమ్స్ ఇంటర్వ్యూలో సిమి చెప్పారు. ఓ ఇంగ్లిష్ సినిమాతో తెరంగేట్రం చేసిన ఆమె తర్వాత బాలీవుడ్,బెంగాలీలో పలు చిత్రాల్లో నటించారు.

ఎం.ఎల్.ఎస్. హమాలీలకు దసరా బోనస్ చెక్కు అందజేత

పెద్దపల్లి జిల్లా ప్రతినిది**(నేటి శుభోదయ):** పెద్దపల్లి అదనపు కలెక్టర్ ఛాంబర్ లో దసరా బోనస్ ఎం ఎల్ ఎస్ పాయింట్ హమాలీలకు జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని,హమాలీలకు ఒక్కరికి రూపాయలు 6,500 చొప్పున, స్వీట్ 800 మొత్తం 7300 రూపాయల చెక్కును గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్యాంప్రసాద్ లాల్ చేతుల మీదుగా గా అందించారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ మై హోమ్ అవతార్ లో అన్నిసమస్యలే

గండిపేట**(నేటి శుభోదయ):** కౌన్సిల్ అంతర్గతంగా దరిదాపు 15 వేల మంది జనాభా నివసిస్తున్న ప్రాంతంమైన మై హోమ్ అవతార్ హల్ మార్క్ విసినియా అపార్టుమెంటులో ఉంటున్న ప్రజానీకం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసు కోవడం కొరకు భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో స్థానిక నాయకులతో కలసి పర్యవేక్షణ జరిపినారు, ఆ సందర్భములో వెలికి వచ్చిన ప్రధాన సమస్య నివాస ప్రదేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతులు లేనప్పటికీ అక్రమంగా ఆర్.ఎం.సి ప్లాంట్ ను

నడిపే విధానాన్ని అక్కడి స్థానిక ప్రజలు తీవ్ర ఆక్షేపణ తెలుపుతు ప్రతిరోజు సోషల్ మీడియాలో ప్రచారం చేసినను అదరక బెదరక

ఆర్.ఎం.సి ప్లాంట్ ను నడపడం చట్టరీత్యా నేరం కావున ప్రభుత్వం స్పందించి తక్షణమే ఇక్కడి ఆర్.ఎం.సి ప్లాంట్ ను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూన్నారు. ఆర్.ఎం.సి ప్లాంట్ కు వచ్చి పోయే భారీ వాహనాల వలన రహదారి పూర్తిగా నిర్వీర్యమైపోయి, ఎప్పుడో వేసిన రోడ్డు కానరాక ఎగుడు దిగుడుగా ఉన్న రహదారిపై నడవడానికి బాటసారులకు, ద్విచక్ర మరియు కార్ల నడుపడం నల్లేరు మీద నడక లాగా అష్ట కష్టాలు పడవలసి వస్తుందని ఆ ప్రాంత నివాసస్థులు ఆవేదనతో తెలియ పరచి నారు, ప్రస్తుతమున్న రోడ్డులో అనునిత్యం 40 నుంచి 50 స్కూల్ బస్సులు పిల్లలను తీసుకుని తిరుగుతాయి కావున ఇట్టి రోడ్డు ను సత్వరమే పునర్ నిర్మించాల్సి ఉన్నదని తెలుపుతూ, మై హోమ్ అవతార్ ప్రక్క రోడ్లో గండిపేట నుంచి పుప్పాలగూడ మీదుగా షేక్పేట్ కు మంచి నీరు ప్రవహించే కాంట్టుఇట్ ఉన్నదని అట్టి కాంట్టుఇట్ పైనుండి మురుగు నీరు ప్రవహించే నాలాని కొందరు బిల్డర్లు వేయడం జరిగిందని దీని కారణంగా మొత్తం మంచి నీరు కలుషిత మయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని ఆవేదనతో తెలియ చేయడం జరిగింది, మరియు గత ప్రభుత్వ సమయంలో ప్రతి పాధించిన మై హోమ్ అవతార్ నుండి ప్రస్తుతం ఉన్న రోడ్డును పుప్పాల గూడ వరకు నిర్మించ వలసిన విషయాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని స్థానిక ప్రజలు తెలియ పరిచినారు. కావున పైన తెలిపిన సమస్యలపై మణికొండ మున్సిపాలిటీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, హెచ్.ఆర్.డి.సి.ఎల్ అధికారులు, హెచ్.ఎం.డి.ఏ డిపార్ట్మెంట్ల అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించ వలసిందిగా స్థానికులకు మద్దతుగా మణికొండ భారత రాష్ట్ర సమితి నాయకులు కోరుతున్నారు. ఈ సమస్యల పరిష్కార దిశగా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు గౌతమ్, రాహుల్, కస్తూరి కృష్ణ స్వామి తది తరులతో పాటు బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, ధనరాజ్, లక్ష్మణరావు, ఉపేందర్ నాథ్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, లక్ష్మయ్య, సంఘం శ్రీకాంత్, యాలాల కిరణ్, భానుచందర్, జై రామ్, ప్రవీణ్ మొదలు వారు పాల్గొన్నారు.

అవని వారధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2024 దసరా పురస్కారం అవార్డులు

అవని చారిటబుల్ ట్రస్ట్ లోగో ఆవిష్కరించిన ప్రముఖులు

సేవ పురస్కారం అవార్డు అందుకున్న మల్లాది వెంకట కుటుంబ శర్మ

రాథోడ్ (నేటి శుభోదయ) హైదరాబాద్, చిక్కడపల్లి, అక్టోబర్ 10 :- అవని వారధి చారిటబుల్ ట్రస్ట్ వారి దసరా పురస్కారం 2024 హైదరాబాద్ చిక్కడపల్లిలో ఘనంగా నిర్వహించారు.. విజయ దశమి

సందర్భంగా శ్రీత్యాగరాయగానసభలో అవని వారధి చారిటబుల్ ట్రస్ట్ లోగో ఆవిష్కరణ జరిగింది, ఈ సందర్భంగా దసరా పురస్కారం 2024 వివిధ రంగాల్లోని ప్రతిభామూర్తులకు, వివిధ రకాలుగా సమాజాభివృద్ధికి, ఉచిత సేవాభావ ప్రతిభామూర్తులకు అవార్డులను అందజేశారు. అవార్డులు అందించిన వారిలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ఇండస్ట్రియల్ ఛైర్ పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి , తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయికుమార్ , అవని

వారధిచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ పి. నర్సింగ్ గౌడ్ , జనరల్ సెక్రటరీ శ్రీమతి అర్చన అగర్వాల్ ల చేతులమీదుగా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ అవని వారధి ట్రస్టు ముఖ్య ఉద్దేశం గాంధీ ఆసుపత్రి దగ్గర ఆహార పంపిణీ, వృద్ధులకు దుప్పట్లు, దుస్తుల పంపిణీ మరియు సామూహిక సీమంతములు, పేద ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సహాయం, తల్లిదండ్రులు లేని పిల్లలకు చదువుకు సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ట్రస్టు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా, నటుడు శ్రీ మల్లాది వేంకట కుటుంబ శర్మ వ్యవహరించారు, అంతేకాక కుటుంబ శర్మ గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మంది కళాకారులకి అవకాశాలు కల్పించి, ఎవరైనా అనారోగ్యంతో వున్న కళాకారులకు ఆర్థిక సేవలు అందించారు. ఈ సందర్భంగా.. మల్లాది వెంకట కుటుంబ శర్మ కు అవని దసరా పురస్కారం

అందజేశారు. వీరి సేవలు ఇంకా ఎంతో మందికి కల్పించాలని అవని వారధి చారిటబుల్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ కోరారు. ఈ సందర్భంగా కుటుంబ శర్మ మాట్లాడుతూ... ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే వారికి గౌరవంగా పురస్కరించడంతో మునుముందు అనేకమంది సమాజ సేవ చేయడానికి ముందుకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.. మానవ జన్మ ఎత్తిన తర్వాత చేతనైనంతవరకు సమాజ సేవ చేసేలా ఉండాలని, సమాజంలో మానవులు వివిధ రకాలుగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఎవరికి అవకాశం ఉన్నంతవరకు ఆ సందర్భాన్ని బట్టి మానవ సేవ చేసుకుంటూ పోతే సమాజంలో సమస్యలు లేని సమాజంగా శర్మ తెలిపారు. నా సేవలను గుర్తించి ఇంత గొప్ప పురస్కారాన్ని అందుకున్నందుకు ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

చిరువ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ అక్టోబర్ 10 (నేటి శుభోదయ): చిరువ్యాపారాలను నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. పట్టణంలోని బూడిదగడ్డ ఏరియాలో సన టీ స్టాల్, పాన్ షాపును గురువారం అయన ప్రారంభించి షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చాలామంది యువకులు ఉన్నత చదువులు చదివినప్పటికి సరైన ఉద్యోగం రాకపోవడంతో స్వయం ఉపాధివైపు మొగ్గు చూపుతున్నారని, ఇలాంటి వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని, వందశాతం సబ్సిడీ రుణాలను, షాపుల సామాగ్రిని అందించాలని కోరారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బోయిన విజయకుమార్, ధర్మరాజు, మాజీ కౌన్సిలర్ మునిగడప వెంకటేశ్వర్లు, యూసుఫ్, నాయకులు అజీజ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిశక్తి దుర్గామాత కరుణాకటాక్షాలు మనందరికీ ఉండాలి

రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్, అక్టోబర్ 10 (నేటిశుభోదయ): ఆదిశక్తి దుర్గామాత కరుణాకటాక్షాలు మనందరికీ ఉండాలని, ఆమె ఆశీస్సులే మనకు శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు,గురువారం దుర్గాష్టమి సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని పలు ఉత్సవల మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బొల్లోరిగూడెం లోని శ్రీ లలిత కామేశ్వరస్వామి దేవాలయంలో చండీహోమం నిర్వహించారు. లలిత సహస్రనామాలతో కుంకుమార్చన నిర్వహించారు. రామాలయం వద్ద ఉత్సవ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో కొత్వాల పాల్గొని మాట్లాడుతూ జగన్మాత ఆదిపరాశక్తి అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలన్నారు. సుమారు 3 వేల మందికి అన్నదానం రామాలయం ఉత్సవ మండపం వద్ద నిర్వాహకులు సుమారు 3 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, నిర్వాహకులు సురేష్, బాడిశ శంకర్ రావు, వెంకట నారాయణ, అశ్విన్, శనగ రామచందర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, దానిమేలు, పాబోలు నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్, భట్టు వీరు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు హైదరాబాద్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ , ఎంటర్ప్రైజ్స్ సహకారంతో. నిత్యావసరాలు పంపిణీ చేసిన తిలక్ తుమ్మల నాగేశ్వర రావు చొరవతో హైదరాబాద్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఎంటర్ప్రైజ్స్

వరద బాధితుల కోసం నిత్యవసరాల కిట్లను తయారు చేయించి బాధితులకు పంపిణీ .

ఖమ్మం**(నేటి శుభోదయ):** కొదుమూరి జగన్నాదం ,అక్టోబర్-10, నగరం గాంధీ చౌక్ లోనే ఉమెన్స్ కాలేజీలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు, 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ కార్యక్రమంలో పాల్గొని నిత్యవసర కిట్లను పంపిణీ చేశారు. ఉమెన్స్ కాలేజీకి వరద బాధితులను రప్పించి నిత్యవసర కిట్లను అందజేశారు. వరద బాధితులు అందరినీ ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందని ఇప్పటికే ఆయా బాధితుల బ్యాంక్ అకౌంట్లో ఆర్థిక సహాయం జమ చేయడం జరిగిందని తిలక్ తెలిపారు. ప్రభుత్వం తరపునే కాకుండా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వచ్ఛంద సంస్థల ద్వారా బాధితులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారని తిలక్ తెలిపారు.

ఎవరు ఆధైర్య పడద్దని అందరికీ మంత్రి తుమ్మల అండగా ఉంటారని ఆయన తెలిపారు. కాంగిజెంట్ ఫౌండేషన్ ఇండియా మద్దతు తో హైదరాబాద్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఎంటర్ప్రైజెస్ అసోసియేషన్,నిర్మాన్ ,ఓఆర్జీ సహకారంతో లక్షలాది రూపాయల విలువైన నిత్యవసర కిట్లను వరద బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగిందని, సహకారం అందజేసిన సాఫ్ట్వేర్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులతో పాటు సాఫ్ట్వేర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్.ఎస్.ఎస్ ప్రాథమిక శిక్షావర్గ శిబిరం తలకొండపల్లి

తలకొండపల్లి మండల కేంద్రంలో పురవీధుల గుట సంచలనం

పాల్గొన్న నాయకులు కార్యకర్తలు

తలకొండపల్లి **(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక శిక్షావర్గ నిర్వహించడం జరిగింది శిబిరం గురువారం తో పూర్తి అయ్యింది. తలకొండపల్లి మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ పదసంచాలనం ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు కవత్తు చేపట్టడం జరిగింది. తలకొండపల్లి మండల కేంద్రంలో పురవీధుల గుట సంచలనం నిర్వహించడం జరిగింద. తర్వాత వక్త కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది పాలమూరు విభాగ్ సంఘచాల ఏం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి

న్యాయవాది ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ చిన్న వయసులో నుంచి హిందూ సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని ధర్మాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణ ఆర్ఎస్ఎస్ ధ్యేయం అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ నారాయణ :జిల్లా కార్యవహ ఆంజనేయులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా
ఇసుక లారీలు బంద్ పాటించాలి...

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి: బూడిద గణేష్..

పెద్దపల్లి, మంథని(**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతం లో బతుకమ్మ, దసరా పండుగను ద్రుష్టి లో ఉంచుకొని ఇసుక లారీలు బంద్ పాటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సాంప్రదాయాలకు సంస్కృతికి అతిపెద్ద పూల బతుకమ్మ అయినా సద్దుల బతుకమ్మను మహిళలు ఘనంగా నిర్వహించుకుంటారని ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో ఊరేగింపుగా రోడ్డుమీద నుండి చెరువు గట్టు వద్దకు బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేస్తారని ఈ సందర్భంగా జన ప్రవాహం ఎక్కువగా ఉంటుంది కనుక ముందస్తుగా భారీ వాహనాలైనా ఇసుక లారీలు మరియు ఇసుక ట్రాక్టర్లు బందు పాటించాలని అలాగే దసరా పండుగ సందర్భంగా కూడా యువకులు ప్రజానీకం జమ్మి చెట్టు వద్దకు పెద్ద ఎత్తున తరలి వస్తారని ఇట్టి పండగలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ఇసుక లారీలు మరియు ట్రాక్టర్లు బందు పాటించే విధంగా సంబంధిత అధికారులు ముందుస్తుగా చర్యలు తీసుకోని ఈరోజు (గురువారం)నుండి సోమవారం వరకు ఇసుక లారీలను నియంత్రించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రతన్ టాటా కు నివాళులు అర్పించిన...

బిజెపి నాయకులు మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి

ఖమ్మం(**నేటి శుభోదయ**): కొదుమూరి జగన్నాదం ,అక్టోబర్ 10 : కేవలం వ్యాపారవేత్తగా మాత్రమే మిగిలిపోకుండా అనేక సామాజిక కార్యక్రమాలు తలపెట్టిన నిజమైన రత్నం మానవతావాది రతన్ టాటా అని మాజీ దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి కొనియాడారు. అదేవిధంగా తన వ్యాపార వృద్ధి మాత్రమే కాకుండా దేశ అభివృద్ధికి సైతం పాటుపడిన వ్యక్తి రతన్ టాటా అని గురువారం విడుదల చేసిన తన ప్రకటనల్లో రతన్ టాటా మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని తెలిపారు. ప్రతి వ్యాపారవేత ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

విజయానికి చిహ్నంగా దసరా పండుగ

బి.ఎన్.కే.ఎస్.ఎస్ అధ్యక్షుడు చిలువేరు స్వామి

పెద్దపల్లి జిల్లా ప్రతినిది(**నేటి శుభోదయ**): విజయానికి చిహ్నంగా దసరా పండుగ అని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్)పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రేపు జరగపోయే దసరా పండుగను రాష్ట్ర ప్రజలు మరియు భవన నిర్మాణ కార్మికులందరూ ఆనందోత్సాహాలతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పండగ రోజు అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉన్నదని చెప్పారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట గుమికూడి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందనీ అన్నారు. భవన నిర్మాణ కార్మికులఅందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

నేషనల్ హైవే పనుల పరిశీలన

డిజీల్ ఇంజన్ల కోసం రైతుల విజ్ఞప్తి

నాలుగు మండలాల్లో రైతుల వివరాలు సేకరించాలని ఆదేశం

ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్

వి.ఆర్.పురం,ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శు భోదయ)అక్టోబర్ 10:-నేషనల్ హైవే పనులను ఐ.టి.డి.ఏ. ప్రాజెక్ట్ అధికారి (ఐ.ఏ.ఏ.ఎస్,)అపూర్వ భరత్, చింతూరు డి.ఎఫ్.వో, భబిత, మరియు నేషనల్ హైవే ఏ.ఈ, చక్రవర్తి,తో కలిసి,పరిశీలించారు.గురువారం నిమ్మలగూడెంలోని,డిపో నుండి వెళ్తున్న నేషనల్ హైవే 326 పనులను పరిశీలించడం జరిగింది. అనంతరం కూయిగూరు,రోడ్డు పక్కనఉన్న మిర్చి,వరి,పంట పొలాలను పరిశీలిస్తుండగా, రైతులు మాకు డీజిల్ ఇంజిన్లు కావాలని అడగగా,వెంటనే నాలుగు మండలాల్లో డీజిల్ ఇంజన్ కావాల్సిన రైతులు వివరాలు సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్

ఆఫీసర్ కోల ముత్తయ్య,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.తదుపరి ప్రాజెక్ట్ ఆఫీసర్,అపూర్వ భరత్,చింతూరు మండల పరిధిలోని,ఎర్రగొండ పాకల నందు తస్సార్ సిల్క్ పంటను పరిశీలించి,అక్కడ రైతులతో మాట్లాడడం జరిగింది. తర్వాత పంట నుండి టసర్ సిల్క్ ఉత్పత్తిని పెంచడానికి ప్రణాళిక తయారు చేయాలని,అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్,ని ఆదేశించడం జరిగినది.అదేవిధంగా,తులసిపాక నందు ప్రైమరీ హెల్త్ సెంటర్ విజిట్చేసి,అక్కడ అందుతున్న సేవలు గురించి మెడికల్ ఆఫీసర్ ని, అడిగి తెలుసుకున్నారు.స్వయంగా రోగులతోమాట్లాడి వారి ఆరోగ్యంగురించి తెలుసుకున్నారు.తులసి పాక మెడికల్ ఆఫీసర్ ఆస్పత్రి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణంకోసం కోరగా సంబంధిత అధికారులను వెంటనే ప్రహరీ గోడకు అయ్యే ఖర్చును,అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విజయనగర్ కాలనీ లో సద్దుల బతుకమ్మ వేడుకలు

ఖమ్మం(**నేటి శుభోదయ**): కొదుమూరి జగన్నాదం ,అక్టోబర్-10 ,నగరం లోని56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో చివరిదైన తొమ్మిదో రోజును సద్దుల బతుకమ్మల వేడుకలను ఘనంగా నిర్వహించారు . మహిళందరూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చుకుని వచ్చారు . గౌరమ్మకు నువ్వులు , పెసర్లు , వేరుశెనగలు , బియ్యంతో చేసిన సత్తుపిండి , పెరుగన్నం , పులిహోరని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు . మహిళలు , చిన్నారులు భక్తిశ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో కోలాట నృత్యాలతో బతుకమ్మ ఆటలు ఆడారు . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో మహిళలు , చిన్నారులు మరియు కాలనీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

పండుగ రోజు నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద పాత లో లెవల్ క్యాజ్ వే నుంచి రాకపోకలు ప్రారంభించాలి .....మంత్రి తుమ్మల

నిర్దేశిత గడువు లోగా ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలి

ఖమ్మం 28వ డివిజన్ ప్రకాష్ నగర్ లో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం(**నేటి శుభోదయ**): కొదుమూరి జగన్నాదం ,అక్టోబర్ - 10,దసరా పండుగ నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి దగ్గర పాత లో లెవల్ క్యాజ్ వే డైవర్షన్ రోడ్డు పనులు పూర్తి చేసి, రాకపోకలు

ప్రారంభించాలని, ఆ దిశగా పనులను అక్టోబర్ 11 సాయంత్రం లోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం పట్టణంలోని 28వ డివిజన్ ప్రకాష్ నగర్ లో పర్యటించి టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు ఒక కోటి 90 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు త్వరగా, నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, వరదల కారణంగా దెబ్బతిన్న ప్రకాష్ నగర్ బ్రిడ్జిని యధాస్థితికి తీసుకొని వచ్చేందుకు అప్పగించిన నిర్దేశిత గడువు 100 రోజుల లోగా పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని అన్నారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందుల పరిష్కారం దృష్ట్యా ప్రకాష్ నగర్ వద్ద ఉన్న పాత లో లెవల్ క్యాజ్ వే డైవర్షన్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలన్నారు. పనులు అక్టోబర్ 11 లోగా పూర్తి చేసి, పండుగ రోజు నుండి వాహనాల రాకపోకలు జరిగేలా చూడాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ లు, ఆర్ అండ్ బి డిఇ చంద్రశేఖర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీని తక్షణం విడుదల చేయాలి

ఖమ్మం(**నేటి శుభోదయ**): కొదుమూరి జగన్నాదం , అక్టోబర్ - 10,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హత కలిగిన ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని వర్తింపజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్పర ధోరణిని అవలంభిస్తుందని ఇది సరైంది కాదన్నారు. ఖమ్మం రూరల్ మండల మీ సమితి సమావేశం గురువారం చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ రెండు లక్షల రూపాయల లోపు ఉన్న రుణమాఫీ విషయంలో ఇంకా 40 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని ప్రసాద్ కలిపారు. రెండు లక్షల లోపు ఉన్న రుణాలను తక్షణం మాఫీ చేయడంతో పాటు ఆపై రుణాలకు సంబంధించి తక్షణం ప్రభుత్వం ప్రకటన చేయాలని ప్రసాద్ కోరారు. రైతాంగ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పైటెట్ ప్రాజెక్టు పేరుతో రేషన్ కార్డులు మరింత అలస్యం అవుతున్నాయని, పదేళ్లుగా గత ప్రభుత్వం చేషన్ కార్డులు అవ్వలేదని ఇప్పుడు కూడా పది నెలలుగా కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. జిల్లాలో సిఎంఆర్ కుంభకోణం విషయంలో ప్రభుత్వం తాత్సర వైఖరిని ప్రదర్శిస్తూ అక్రమార్కుల పట్ల ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తుందని ప్రసాద్ ఆరోపించారు. కోట్లాది రూపాయల ప్రజా ధనం పక్కదారి పట్టిన నాలుగేళ్లుగా అధికార యంత్రాంగం ఎందుకు ఉదాసీన వైఖరిని అవలంభిస్తుందో అర్థం కావడం లేదన్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోతే తామే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించాడు. కమ్యూనిస్టు పార్టీ సంస్థాగత ఐలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ శాఖలు ఏర్పాటు చేసేంచుకు కృషి చేయాలని ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిజ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి వండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తి, మిడికంటి వెంకటరెడ్డి.నాయకులు పుచ్చకాయల కమలాకర్ , మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఉన్నం రంగారావు, పగళ్ల వీరభద్రం, యడ్లపల్లి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగులకు "ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర" పై అవగాహన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్, అక్టోబర్ 10 (నేటిశుభోదయ):సింగరేణి సంస్థ యొక్క స్థితి గతులు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాల్లో వృద్ధి, వివిధ రంగాల్లో విస్తరణ అంశాలు భవిష్యత్ ప్రణాళికలు వంటివి ప్రతి ఒక్క ఉద్యోగి కి అవగాహన కల్పించాలనే ఉద్దేశం తో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ఆదేశాల ప్రకారం సింగరేణి అన్నీ ఏరియాలలో ఉద్యోగులకు ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర పై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం కార్పొరేట్ పరిధిలోని, సెంట్రల్ వర్క్ షాప్, మెయిన్ వర్క్ షాప్, ఎస్ అండ్ పిసి, సివిల్ ,ఇతర డిపార్ట్మెంట్ల సిబ్బంధికి సెంట్రల్ స్టోర్స్ నందు, మెయిన్ ఆసుపత్రి సిబ్బంధి కి మెయిన్ హాస్పిటల్ నందు అవగాహన కార్యక్రమం అనంతరం విందు బోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గా సింగరేణి డైరక్టర్ (ఈఅండ్ఎం), (ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పిఅండ్ పి) పా జి వేంకటేశ్వర రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరక్టర్(పి,పి) పా జి వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ ఈ పోటీ ప్రపంచం లో నిలదొక్కు కోవాలంటే సింగరేణి సంస్థ తీసుకొనవలసిన భవిష్యత్ ప్రణాళికలు, సంస్థ స్థితి గతులు, సవాళ్ళు, తీసుకొనవల్సిన చర్యలు దీనిపై ఉద్యోగులు పోషించవలసిన పాత్ర పై ప్రతీ ఒక్క ఉద్యోగికి అవగాహన కల్పించాలనేదే ఈ"ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర" పై అవగాహన కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని పైవేట్ సెక్టార్ కంపనీలతో పోల్చుకుంటే ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని కోరారు. ముఖ్యంగా భూ గర్భ గనులలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని తద్వారా ఉపరితల గనుల వలె భూ గర్భ గనులను కూడా లాభాల బాటలో కి తీసుకురావచ్చని తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటివరకు బొగ్గు ఉత్పత్తి పై మాత్రమే ఆధారపడినది అని సంస్థ భవిష్యత్తులో కూడా మనుగడ సాధించాలంటే బహుముఖ వ్యాపార విస్తరణ చేయాలని, కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఇతర ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. డైరక్టర్.డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా మనుగడ సాధించాలంటే ఉన్న వనరులను ఉపయోగించుకుంటూ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుంటూ, యంత్రాల సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకొని ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సింగరేణి సంస్థ కూడా బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా ధర్మల్, సోలార్, జియో ధర్మల్ లో కూడారాణిస్తుంద ని త్వరలో పంప్డ్ స్టోరేజ్ ద్వారా కూడా విధ్యుత్ ఉత్పత్తి చేయబోతున్నామని వీటితో పాటు ఇతర రంగాలలో కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సింగరేణి బాగా పనిచేస్తున్నప్పటికి బొగ్గు ఉత్పత్తి వ్యయం చాలా వరకు తగ్గించుకోవాలని అప్పుడే కంపెనీ కి భవిష్యత్తు ఉంటుందన్నారు. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కార్మికుల ఉత్పత్తి వ్యయం కన్నా కాంట్రాక్టు కార్మికుల ఉత్పత్తి వ్యయం చాలా తక్కువగా ఉందని, ఈ వ్యత్యాసాలను సవరించుకుంటే సింగరేణి సంస్థ మరింత ఎక్కువ లాభాలను, అభివృద్ధిని సాధించగలదన్నారు. అనంతరం జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు కార్మికులకు సంస్థ వాస్తవ పరిస్థితుల్ని, ఉత్పత్తి వ్యయం తగ్గింపు, 2023-24 సంవత్సరం లో కంపనీ సాదించిన కంపనీ లక్ష్యం, 2024-25 ఆర్థిక సంవత్సరం లో కంపనీ లక్ష్యాలు, సెప్టెంబర్ నెల వరకు సాదించిన ఉత్పత్తి లక్ష్యం, ఉద్యోగుల హాజరు శాతం పెంచటం, ఓబి ఉత్పత్తి పెంచటం,భూగర్భ,ఉపరితల గనులలో యంత్రాల పని సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించటం, సింగరేణి సంస్థలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్ళు, కంపనీ లక్ష్యాలు సాదించటానికి ఉద్యోగులు చేయవలసిన విధుల గురించి దృశ్య రూపంలో వివరించారు.

అనంతరం అందరికీ విందు బోజనాలను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమం లో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) -సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పీతాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయ భాస్కర్ రెడ్డి,జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, జిఎం (ఈఅండ్ఎం) ఎలిశా, జిఎం(డబల్యూఎస్అండ్ఈఎం) ఫిట్జరాల్డ్ జేసురత్నం, జిఎం(ప్రాజెక్ట్ ప్లానింగ్) కే.సాయి బాబు, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బ రావు, జిఎం(పర్సనల్) ఐఆర్-పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫార్ - ఆర్సి సామ్యూల్ సుధాకర్, సిఎంఓ పి.సుజాత, ఏసిఎంఓ మాదిరాజు ఉష, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, డాక్టర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గొప్ప దేశభక్తుడిని కోల్పోయాం...టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావుతో కలిసి రతన్ టాటాకు నివాళులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్, అక్టోబర్ 10 (నేటిశుభోదయ): పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు నూకల రంగారావుతో కలిసి రతన్ టాటాకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు డబ్బు సంపాదనే పరమావధిగా కార్పొరేట్ కంపెనీలు ముందుకు వెళుతున్న సమయంలో తన ఆదాయంలో దాదాపు 60% సామాజిక సేవలకు ఖర్చు చేసిన గొప్ప దేశభక్తుడు, వ్యాపార దిగ్గజం రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. మన కోసం మనం బ్రతికితే సాధారణ మనుషులమవుతాం నలుగురి అభ్యున్నతి కోసం, సాటివారి బాగోగుల కోసం ఆలోచిస్తే అందరికి స్ఫూర్తిగా నిలుస్తామంటూ చిన్న వ్యాపార సంస్థలకు, చిన్న చిన్న పరిశ్రమలు పెట్టిన యువకుల వ్యాపారాల్లో పెట్టుబడి వారికి అండగా నిలిచిన రతన్ టాటా భౌతికంగా మనకు దూరమైన ఆయన నెలకొల్పిన ట్రస్ట్ ద్వారా చేసే సామాజిక సేవల రూపంలో మన మద్యే ఉంటారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కొమర్రాజు విజయ్, పాల్వంచ మండల బిసిసెల్ అధ్యక్షులు కట్టా సోమయ్య, అప్పారావు, నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుడు ఇజ్జిగాని రవిగౌడ్, ఎస్టీ సెల్ నాయకులు రాములు నాయక్, ఉస్సేన్ నాయిక్, లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు వీరమళ్ళ గణేష్, సురేష్, ఎన్ఎస్ యు ఐ నాయకులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



ముత్తారంలో అంగరంగ వైభవంగ సద్దుల బతుకమ్మ వేడుకలు

ముత్తారం మండల ప్రతినిది(**నేటి శుభోదయ**): ముత్తారం మండలం లోని ముత్తారం అడవి శ్రీరాంపూర్ లక్కారం మచ్చుపేట మైదంబండ కేశనపల్లి ఖమ్మంపల్లి సీతంపేట పోతారం గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఆటపాటలతో అంగరంగ వైభవంగా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా తీరోక్క పూలతో బతుకమ్మ పేర్చుకుని సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు.అనంతరం ఆడపడుచులందరు ఒకరి నొకరు పసుపు కుంకుమలు రాసుకొని వాయినాలు ఇచ్చుకొని దగరలోని చెరువులు, వాగుల వద్ద బతుకమ్మ నిమర్జనం చేశారు.

సీ.ఎం.ఆర్.ఏఫ్.చెక్ పంపిణి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి

తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామనికి చెందిన డి కళమ్మ , వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎం బాలయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందరు. ఆ ఇరువురి వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులను గురువారం బాధిత కుటుంబాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏమి రెడ్డి భగవాన్ రెడ్డి, వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్ తో కలిసి అందించారు..ఈ కార్యక్రమంలో నాయకులు టి శ్రీరామ్ రెడ్డి జాజాల నరేష్ తదితరులు ఉన్నారు.

బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కు చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ నియమించడం పట్ల హర్షం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్, అక్టోబర్ 10 (నేటి శుభోదయ): సింగరేణి పరిధిలోని బీసీ , ఓబీసీ కార్పొరేట్ మీటింగ్ ను అధ్యక్షులు నాగేశ్వరరావు , ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు . బిసి ,ఓబీసీ అసోసియేషన్ చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ ను నియమించడం పట్ల ముందుగా సింగరేణి సిఎండి బలరాం నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బీసీ ,ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఒక ఏరియా లైజనింగ్ ఆఫీసర్ ను నియమించాలని, ఆఫీసు నిర్వహించుటకు ఒక సింగరేణి క్వార్టర్ ను కేటాయించాలని, జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించాలని , ప్రతి ఏరియాలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను నిర్వహించటానికి ఆర్థిక వనరులను సమకూర్చలిసిందిగా కోరారు. అనంతరం కూసన వీరభద్రం ను పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సెంట్రల్ వర్క్ షాప్ మెయిన్ హాస్పిటల్ , ఎస్ అండ్ పిసి లకు నూతన కమిటీలను వేశారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఏరియా మేనేజర్ ఎం. మల్లేష్, వి. వెంకటేశ్వర్లు, పీతాంబరం,శ్రీనివాస్, ప్రకాష్,వెంకటేశ్వర్లు, సురేష్,వెంకటరమణ,వీరయ్య తదితరులు పాల్గొన్నారు .

అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ అక్టోబర్10 (నేటిశుభోదయ): శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పాల్వంచ పట్టణం పాల్వంచ బొల్లోరిగూడెంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పట్టణ అధ్యక్షులు నూకల రంగారావుతో కలిసి పాల్గొన్నారు. నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని, లోక క్షేమం కోసం అమ్మవారికి పూజలు చేయడం అన్నదానాలు నిర్వహించడం మంచి అలవాటు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కొమర్రాజు విజయ్, పాల్వంచ మండల బిసిసెల్ అధ్యక్షులు కట్టా సోమయ్య, అప్పారావు, నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుడు ఇజ్జిగాని రవిగౌడ్, ఎస్టీ సెల్ నాయకులు రాములు నాయక్, ఉస్సేన్ నాయిక్, లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు వీరమళ్ళ గణేష్, సురేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె నిద్ర నిర్వహించిన ఎస్సై గోపతి నరేష్

ముత్తారం మండల ప్రతినిధి(**నేటి శుభోదయ**): ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో నేరాల నియంత్రణకై పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు ముత్తారం ఎస్సై గోపతి నరేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. అనుమానస్పదంగా వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే100 కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగూడెం ఏరియా లో ఫ్యామిలీ డే-బతుకమ్మ సంబురాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్10:కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లోని ప్రగతి వనం నందు ఫ్యామిలీ డే,బతుకమ్మ ఆటపాటల సంబురాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో బతుకమ్మ ఆట పాటలలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కొత్తగూడెం ఏరియా జిఎం.షాలేం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట వేడుకలకు అత్యధిక సంఖ్యలో హాజరైన సింగరేణి కార్మికులకు, అధికారులకు, సింగరేణి కార్మిక సంఘ నాయకులకు మహిళలకు ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట వేడుకలు

నిర్వహిస్తున్నామని, ఈ వేడుకలకు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై ఆహ్లాదంగా గడపాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను ఏర్పాటు చేశారని అన్నారు. బతుకమ్మ ఆట పాట కార్యక్రమం సందర్భంగా బతుకమ్మ ఆట పాట, డాన్స్ వివిధ సంస్కృత కార్యక్రమలతో ఆహుతులను అలరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి తీసుకొచ్చిన బతుకమ్మలకు పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలోని మహిళా ఉద్యోగులకు, సింగరేణి సేవ సమితి సభ్యులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జి.మధురవాణి షాలెం రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి

అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజీఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్) కే హనా సుమలత, పివికె.5ఇంక్లైన్ మైన్ ఏజెంట్ బి.రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికేఓసి శ్రీరమేష్, ఏరియా సర్వే ఆఫీసర్ ఎస్. సదానందం, డిజిఎం (పర్సనల్), బి.శివకేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, ఏరియా క్వాలిటీ మేనేజర్ మదన్మోహన్, రెస్క్యూ మేనేజర్ బి.అనంతరామయ్య, డివై.పి.ఎం జికేఓసి ఎం. శ్రావణ్ కుమార్, జికేఓసిమ మేనేజర్ మురళి, సీనియర్ పిఓలు ఎం.మురళి, జి.సంఘమిత్ర, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి శ్రీనివాస రావు, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, ఉద్యోగులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, కాంటాక్ట్ కార్మికులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

చొక్కానపల్లి గ్రామం నుంచి శ్రీరామగిరి మరియు జీడీగుప్ప అడ్డ రోడ్డు వరకు వరకు రహదారి నిర్మాణం చేయాలి

చొక్కనపల్లి సి.పి.ఎం,పార్టీ శాఖ మహాసభలో వివిధ సమస్యలపై తీర్మాణం

వి.ఆర్.పురం ప్రతినిది(**నేటి శుభోదయ**): చొక్కనపల్లి,గ్రామం నుండి శ్రీరామగిరి,గ్రామం మరియు జీడిగుప్ప,అడ్డరోడ్డువరకు తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రతి సంవత్సరం వరదలు వచ్చి

రోడ్డు మొత్తం కొట్టుకుపోయి.రాళ్లు తేలి నడవడానికి కూడా వీలు లేకుండా ఉందని ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రోడ్డును మరమ్మత్తులు చేయాలని సి.పి.ఎం,పార్టీ నాయకులుపూనెంసత్యనారాయణ,మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, కోరారు.చొక్కనపల్లి గ్రామంలో ఉత్సాహభరితంగా సి.పి.ఎం,పార్టీ శాఖ మహాసభ జరిగిందని,ముందుగా పార్టీ జెండాను

పార్టీ సీనియర్ కామ్రేడ్ తోడం.గాలిదేవుడు ఎగురవేశారు.అనంతరం గ్రామంలో జనరల్ బాడి సమావేశం జరిపి మహాసభ ప్రారంభించడం జరిగింది.ఈమహాసభలో పాల్గొన్న పార్టీ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ,మండల కార్యదర్శి సోయం చినబాబు,మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో పోలవరం, నిర్వాసితుల సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యారని,భవిష్యత్ లో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మహాసభలో ఆర్-ఆర్,ప్యాకేజీ కొరకు,పునరావాసకాలనీలో అన్నీ సౌకర్యాలు కల్పించాలని,18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్-ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని,భూనష్టపరిహారం ఇవ్వాలని,పెండింగ్ తునికాకు బోనస్ ఇవ్వాలని, పలుతీర్మాణలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ మహాసభలో మండల నాయకులు పులి సంతోష్ కుమార్,పంకు

సత్తిబాబు,పోడియం శ్రీరాముర్తి,తొడం రాజు,సోడి మల్లయ్య, కమ్మచిచ్చుసత్తిబాబు,నాళ్ళారపు ప్రకాష్ రావు,సుబ్బారావు, గొంధి దారయ్య,గుండిపూడి.లక్ష్మణ్ రావు,సున్నం సీతమ్మ,తోడం చిన్న బూబమ్మ,పెట్ట ఏసుబాబు,సోడి శ్రీను,అనీల్,వెంకటేష్ నాగేశ్వరరావు, అమరావతి, వెంకమ్మ,తోడం రవి,సున్నం బాలు,తదితరులు పాల్గొన్నారు.

2006-2007 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం, అప్పటి మధుర క్షణాలు, తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు

తలకొండపల్లి (**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది.2006- 2007 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్జాల

గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలుకుతూ స్టేజ్ పైకి ఆహ్వానించారు.అనంతరం విద్యార్థులందరూ ఒకరికొకరు ముఖ పరిచయం చేసుకున్నారు.ఆ బ్యాచ్ లో చనిపోయిన విద్యార్థిని, ఉపాధ్యాయులకు పూలతో ఘనంగా నివాళులర్పించారు. వారిని గుర్తుకు చేసుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్యార్థిని

విద్యార్థులు మాట్లాడుతూ అప్పటి మధుర క్షణాలు తీపి జ్ఞాపకాలు చెబుతూ విద్యార్థినీ, విద్యార్థులు భావోద్వేగాలకు లోనయ్యారు. మహిళా విద్యార్థినీలు రకరకాల పువ్వులతో సద్దుల బతుకమ్మ తయారుచేసి సరదాగా బతుకమ్మ ఆడుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు అందరూ విద్య నేర్పిన గురువులకు శాలువాకప్పి మెమంటోతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్రావు, అంజయ్య, ఆకుల నరసింహ,శ్రీనివాసరావు,రాజశేఖర్, హేమాచంద్, శంషాద్ దిన్, కృష్ణయ్య, గెలవల్లయ్య,వరలక్ష్మి,అటెండర్ ఇందిరా, విద్యార్థినీ,

విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు అధికారులకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలిపిన ముత్తారం ఎస్సై గోపతి నరేష్ ఎం పీ డీ వో సురేష్ ..

ముత్తారం మండల ప్రతినిది(**నేటి శుభోదయ**): గురువారం ముత్తారం ఎస్ ఐ గోపతి నరేష్ మండల ఎంపీడీఓ సురేష్ కలిసి సమావేశమై సద్దుల బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్లపై చర్చించారు. మండలంలోని గ్రామ ప్రజలకు ముందుగా ఎస్సై నరేష్, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ సురేష్ లు సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.మండల ప్రజలు పండుగల వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సహకరించాలని, గొడవలు జరగకుండా అందరూ సోదర భావంతో పండగలు జరుపుకోవాలని మండల ప్రజలను కోరారు.

రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ ,,,

విజయవాడ (**నేటి శుభోదయ**): రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు లోటని ,టాటా గ్రూప్‌ను ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని తెచ్చిపెట్టిన విజనరీ, సామాజిక సేవలలో ఆయన పాత్ర ఆదర్శనీయమని సీనియర్ జర్నలిస్ట్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు, భారతీయ కుబేర్లలో రతన్ టాటా ఒకరని ఆయన తన జీవితకాలంలో ఎన్నో ఇంటర్వ్యూలు ఇచ్చారని తన జీవిత విశేషాలు అభిప్రాయాలు చెప్పేవారని ఎంతో కష్టపడి పైకి వచ్చానని ఆయన ఇంటర్వ్యూలో చెప్పేవారిని ఆయన తెలిపారు ఆయన లేని లోటు దేశానికి తీరనిలోటని ఆయన అన్నారు రతన్ టాటా జీవితంలో నేను డ్రామా లేదు టాటా ఇండికా వచ్చిన కొత్తలో నష్టాలు ఉండే అమెరికాకి చెందిన పోర్ట్ మోటార్స్ కి వెళ్లి అమ్ముతామని కొనమని అడిగితే వాళ్ళు ఎగతాళి చేశారటా, ఇండియాకి ఏ నష్టం వచ్చిన సంపదని అంతా ఇచ్చేవాళ్ళల్లో రతన్ టాటా ఒకరిని ఆయన కొనియాడారు రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ముత్తారంలో అంగరంగ వైభవంగ సద్దుల బతుకమ్మ వేడుకలు

ముత్తారం మండల ప్రతినిది(**నేటి శుభోదయ**): ముత్తారం మండలం లోని ముత్తారం అడవి శ్రీరాంపూర్ లక్కారం మచ్చుపేట మైదంబండ కేశనపల్లి ఖమ్మంపల్లి సీతంపేట పోతారం గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఆటపాటలతో అంగరంగ వైభవంగా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా తీరోక్క పూలతో బతుకమ్మ పేర్చుకుని సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు.అనంతరం ఆడపడుచులందరు ఒకరి నొకరు పసుపు కుంకుమలు రాసుకొని వాయినాలు ఇచ్చుకొని దగరలోని చెరువులు, వాగుల వద్ద బతుకమ్మ నిమర్జనం చేశారు.

సీ.ఎం.ఆర్.ఏఫ్.చెక్ పంపిణి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి

తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామనికి చెందిన డి కళమ్మ , వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎం బాలయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందరు. ఆ ఇరువురి వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులను గురువారం బాధిత కుటుంబాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏమి రెడ్డి భగవాన్ రెడ్డి, వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్ తో కలిసి అందించారు..ఈ కార్యక్రమంలో నాయకులు టి శ్రీరామ్ రెడ్డి జాజాల నరేష్ తదితరులు ఉన్నారు.

బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కు చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ నియమించడం పట్ల హర్షం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్, అక్టోబర్ 10 (నేటి శుభోదయ): సింగరేణి పరిధిలోని బీసీ , ఓబీసీ కార్పొరేట్ మీటింగ్ ను అధ్యక్షులు నాగేశ్వరరావు , ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు . బిసి ,ఓబీసీ అసోసియేషన్ చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ ను నియమించడం పట్ల ముందుగా సింగరేణి సిఎండి బలరాం నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బీసీ ,ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఒక ఏరియా లైజనింగ్ ఆఫీసర్ ను నియమించాలని, ఆఫీసు నిర్వహించుటకు ఒక సింగరేణి క్వార్టర్ ను కేటాయించాలని, జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించాలని , ప్రతి ఏరియాలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను నిర్వహించటానికి ఆర్థిక వనరులను సమకూర్చలిసిందిగా కోరారు. అనంతరం కూసన వీరభద్రం ను పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సెంట్రల్ వర్క్ షాప్ మెయిన్ హాస్పిటల్ , ఎస్ అండ్ పిసి లకు నూతన కమిటీలను వేశారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఏరియా మేనేజర్ ఎం. మల్లేష్, వి. వెంకటేశ్వర్లు, పీతాంబరం,శ్రీనివాస్, ప్రకాష్,వెంకటేశ్వర్లు, సురేష్,వెంకటరమణ,వీరయ్య తదితరులు పాల్గొన్నారు .

అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ అక్టోబర్10 (నేటిశుభోదయ): శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పాల్వంచ పట్టణం పాల్వంచ బొల్లోరిగూడెంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పట్టణ అధ్యక్షులు నూకల రంగారావుతో కలిసి పాల్గొన్నారు. నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని, లోక క్షేమం కోసం అమ్మవారికి పూజలు చేయడం అన్నదానాలు నిర్వహించడం మంచి అలవాటు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కొమర్రాజు విజయ్, పాల్వంచ మండల బిసిసెల్ అధ్యక్షులు కట్టా సోమయ్య, అప్పారావు, నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుడు ఇజ్జిగాని రవిగౌడ్, ఎస్టీ సెల్ నాయకులు రాములు నాయక్, ఉస్సేన్ నాయిక్, లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు వీరమళ్ళ గణేష్, సురేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె నిద్ర నిర్వహించిన ఎస్సై గోపతి నరేష్

ముత్తారం మండల ప్రతినిధి(**నేటి శుభోదయ**): ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో నేరాల నియంత్రణకై పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు ముత్తారం ఎస్సై గోపతి నరేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. అనుమానస్పదంగా వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే100 కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగూడెం ఏరియా లో ఫ్యామిలీ డే-బతుకమ్మ సంబురాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్10:కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లోని ప్రగతి వనం నందు ఫ్యామిలీ డే,బతుకమ్మ ఆటపాటల సంబురాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో బతుకమ్మ ఆట పాటలలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కొత్తగూడెం ఏరియా జిఎం.షాలేం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట వేడుకలకు అత్యధిక సంఖ్యలో హాజరైన సింగరేణి కార్మికులకు, అధికారులకు, సింగరేణి కార్మిక సంఘ నాయకులకు మహిళలకు ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట వేడుకలు

నిర్వహిస్తున్నామని, ఈ వేడుకలకు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై ఆహ్లాదంగా గడపాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను ఏర్పాటు చేశారని అన్నారు. బతుకమ్మ ఆట పాట కార్యక్రమం సందర్భంగా బతుకమ్మ ఆట పాట, డాన్స్ వివిధ సంస్కృత కార్యక్రమలతో ఆహుతులను అలరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి తీసుకొచ్చిన బతుకమ్మలకు పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలోని మహిళా ఉద్యోగులకు, సింగరేణి సేవ సమితి సభ్యులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జి.మధురవాణి షాలెం రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజీఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్) కే హనా సుమలత, పివికె.5ఇంక్లైన్ మైన్ ఏజెంట్ బి.రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికేఓసి శ్రీరమేష్, ఏరియా సర్వే ఆఫీసర్ ఎస్. సదానందం, డిజిఎం (పర్సనల్), బి.శివకేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, ఏరియా క్వాలిటీ మేనేజర్ మదన్మోహన్, రెస్క్యూ మేనేజర్ బి.అనంతరామయ్య, డివై.పి.ఎం జికేఓసి ఎం. శ్రావణ్ కుమార్, జికేఓసిమ మేనేజర్ మురళి, సీనియర్ పిఓలు ఎం.మురళి, జి.సంఘమిత్ర, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి శ్రీనివాస రావు, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, ఉద్యోగులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, కాంటాక్ట్ కార్మికులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

చొక్కానపల్లి గ్రామం నుంచి శ్రీరామగిరి మరియు జీడీగుప్ప అడ్డ రోడ్డు వరకు వరకు రహదారి నిర్మాణం చేయాలి

చొక్కనపల్లి సి.పి.ఎం,పార్టీ శాఖ మహాసభలో వివిధ సమస్యలపై తీర్మాణం

వి.ఆర్.పురం ప్రతినిది(**నేటి శుభోదయ**): చొక్కనపల్లి,గ్రామం నుండి శ్రీరామగిరి,గ్రామం మరియు జీడిగుప్ప,అడ్డరోడ్డువరకు తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రతి సంవత్సరం వరదలు వచ్చి

రోడ్డు మొత్తం కొట్టుకుపోయి.రాళ్లు తేలి నడవడానికి కూడా వీలు లేకుండా ఉందని ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రోడ్డును మరమ్మత్తులు చేయాలని సి.పి.ఎం,పార్టీ నాయకులుపూనెంసత్యనారాయణ,మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, కోరారు.చొక్కనపల్లి గ్రామంలో ఉత్సాహభరితంగా సి.పి.ఎం,పార్టీ శాఖ మహాసభ జరిగిందని,ముందుగా పార్టీ జెండాను

పార్టీ సీనియర్ కామ్రేడ్ తోడం.గాలిదేవుడు ఎగురవేశారు.అనంతరం గ్రామంలో జనరల్ బాడి సమావేశం జరిపి మహాసభ ప్రారంభించడం జరిగింది.ఈమహాసభలో పాల్గొన్న పార్టీ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ,మండల కార్యదర్శి సోయం చినబాబు,మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో పోలవరం, నిర్వాసితుల సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యారని,భవిష్యత్ లో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మహాసభలో ఆర్-ఆర్,ప్యాకేజీ కొరకు,పునరావాసకాలనీలో అన్నీ సౌకర్యాలు కల్పించాలని,18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్-ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని,భూనష్టపరిహారం ఇవ్వాలని,పెండింగ్ తునికాకు బోనస్ ఇవ్వాలని, పలుతీర్మాణలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ మహాసభలో మండల నాయకులు పులి సంతోష్ కుమార్,పంకు

సత్తిబాబు,పోడియం శ్రీరాముర్తి,తొడం రాజు,సోడి మల్లయ్య, కమ్మచిచ్చుసత్తిబాబు,నాళ్ళారపు ప్రకాష్ రావు,సుబ్బారావు, గొంధి దారయ్య,గుండిపూడి.లక్ష్మణ్ రావు,సున్నం సీతమ్మ,తోడం చిన్న బూబమ్మ,పెట్ట ఏసుబాబు,సోడి శ్రీను,అనీల్,వెంకటేష్ నాగేశ్వరరావు, అమరావతి, వెంకమ్మ,తోడం రవి,సున్నం బాలు,తదితరులు పాల్గొన్నారు.

2006-2007 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం, అప్పటి మధుర క్షణాలు, తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు

తలకొండపల్లి (**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది.2006- 2007 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్జాల

గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలుకుతూ స్టేజ్ పైకి ఆహ్వానించారు.అనంతరం విద్యార్థులందరూ ఒకరికొకరు ముఖ పరిచయం చేసుకున్నారు.ఆ బ్యాచ్ లో చనిపోయిన విద్యార్థిని, ఉపాధ్యాయులకు పూలతో ఘనంగా నివాళులర్పించారు. వారిని గుర్తుకు చేసుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్యార్థిని

విద్యార్థులు మాట్లాడుతూ అప్పటి మధుర క్షణాలు తీపి జ్ఞాపకాలు చెబుతూ విద్యార్థినీ, విద్యార్థులు భావోద్వేగాలకు లోనయ్యారు. మహిళా విద్యార్థినీలు రకరకాల పువ్వులతో సద్దుల బతుకమ్మ తయారుచేసి సరదాగా బతుకమ్మ ఆడుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు అందరూ విద్య నేర్పిన గురువులకు శాలువాకప్పి మెమంటోతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్రావు, అంజయ్య, ఆకుల నరసింహ,శ్రీనివాసరావు,రాజశేఖర్, హేమాచంద్, శంషాద్ దిన్, కృష్ణయ్య, గెలవల్లయ్య,వరలక్ష్మి,అటెండర్ ఇందిరా, విద్యార్థినీ,

విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు అధికారులకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలిపిన ముత్తారం ఎస్సై గోపతి నరేష్ ఎం పీ డీ వో సురేష్ ..

ముత్తారం మండల ప్రతినిది(**నేటి శుభోదయ**): గురువారం ముత్తారం ఎస్ ఐ గోపతి నరేష్ మండల ఎంపీడీఓ సురేష్ కలిసి సమావేశమై సద్దుల బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్లపై చర్చించారు. మండలంలోని గ్రామ ప్రజలకు ముందుగా ఎస్సై నరేష్, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ సురేష్ లు సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.మండల ప్రజలు పండుగల వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సహకరించాలని, గొడవలు జరగకుండా అందరూ సోదర భావంతో పండగలు జరుపుకోవాలని మండల ప్రజలను కోరారు.

రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ ,,,

విజయవాడ (**నేటి శుభోదయ**): రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు లోటని ,టాటా గ్రూప్‌ను ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని తెచ్చిపెట్టిన విజనరీ, సామాజిక సేవలలో ఆయన పాత్ర ఆదర్శనీయమని సీనియర్ జర్నలిస్ట్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు, భారతీయ కుబేర్లలో రతన్ టాటా ఒకరని ఆయన తన జీవితకాలంలో ఎన్నో ఇంటర్వ్యూలు ఇచ్చారని తన జీవిత విశేషాలు అభిప్రాయాలు చెప్పేవారని ఎంతో కష్టపడి పైకి వచ్చానని ఆయన ఇంటర్వ్యూలో చెప్పేవారిని ఆయన తెలిపారు ఆయన లేని లోటు దేశానికి తీరనిలోటని ఆయన అన్నారు రతన్ టాటా జీవితంలో నేను డ్రామా లేదు టాటా ఇండికా వచ్చిన కొత్తలో నష్టాలు ఉండే అమెరికాకి చెందిన పోర్ట్ మోటార్స్ కి వెళ్లి అమ్ముతామని కొనమని అడిగితే వాళ్ళు ఎగతాళి చేశారటా, ఇండియాకి ఏ నష్టం వచ్చిన సంపదని అంతా ఇచ్చేవాళ్ళల్లో రతన్ టాటా ఒకరిని ఆయన కొనియాడారు రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీకాకుళంలో జిల్లాలో మద్యం షాపులకు 2,879 దరఖాస్తులు

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** శ్రీకాకుళం :మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ గడువును రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 11 వరకు పొడిగించినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి బుధవారం తెలిపారు. బుధవారం రాత్రి నాటికి జిల్లా వ్యాప్తంగా 158 షాపులకు గానూ 2,879 దరఖాస్తులు వచ్చాయని ఎక్సయిజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్ వెల్లడించారు. ఈ నెల 11 వరకు దరఖాస్తులు నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఏపీలో ఆ రెండు మద్యం షాపులకు తీవ్ర పోటీ.. ఎక్కడంటే?

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం బుధవారం రాత్రి వరకు 57,709 దరఖాస్తు లొచ్చాయి. రూ.2లక్షల నాన్ రిఫండబుల్ ఫీజుతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1154.18 కోట్ల ఆదాయం సమకూరింది. నేడు, రేపు కూడా అవకాశం ఉండటంతో మరో 40 వేల దరఖాస్తులు రావొచ్చని అంచనా. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలంలో 2 దుకాణాలకు అత్యధికంగా 217(రూ.4.2 కోట్లు) దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రంలో నూతన మద్యం దుకాణాలకు అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 4,420, ఏలూరు జిల్లాలో 3,843, విజయనగరం జిల్లాలో 3,701 దరఖాస్తులు అందాయి.

ఆసియాలోనే అతిపెద్ద టెలిస్కోప్.. ఎక్కడంటే !

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ప్రాంతంలో ఆసియా లోనే అతి పెద్దదైన గామా రే టెలిస్కోప్ ను లద్దాఖ్ లో ఆవిష్కరించారు. 4,300 మీటర్ల ఎత్తులో ఉన్న హాన్లే ప్రాంతంలో అతిపెద్ద ఇమేజింగ్ చెరెన్కోవ్ టెలిస్కోప్ ను ప్రారంభించారు.మేజర్ అట్మాస్ఫియరిక్ చెరెన్కోవ్ ఎక్స్పరిమెంట్ గా పిలిచే ఇది ప్రపంచంలోని టెలిస్కోప్ లలో అత్యంత ఎత్తయినది. బర్సీ మరియు ఈసీ ఐ ల్ ఇతర పారిశ్రామిక సంస్థలు కలిసి దీనిని సంయుక్తంగా రూపొందించాయి.

18 ఏళ్లకే ఎత్తైన శిఖరాలన్నీ ఎక్కేశాడు!

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** నేపాల్ కు చెందిన నిమా రింజీ షెర్పా చరిత్ర సృష్టించారు. ప్రపంచంలో 8వేల మీటర్లకంటే ఎత్తున్న 14 శిఖరాలనూ 18 ఏళ్లకే ఆయన అధిరోహించారు. బుధవారం ఉదయం టిబెట్ లోని 8027 మీటర్ల ఎత్తున్న శీష పంగ్మా పర్వత శిఖరాన్ని చేరుకోవడం ద్వారా ఆయన ఈ రికార్డును అందుకున్నారు ఈ పర్వత శిఖరాలను సమీపించే కొద్దీ మనిషికి సరిపడా ఆక్సిజన్ ఉండదు. ఈ నేపథ్యంలో ఈ 14 శిఖరాలను అధిరోహించడాన్ని పర్వతారోహకులు గొప్పగా చెబుతారు.

వినియోగదారులకు భారీ షాకిచ్చిన ఎస్బీఐ కార్డు!

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఎస్బీఐ క్రెడిట్ కార్డ్ నవంబర్, డిసెంబర్లలో రెండు పెద్ద మార్పులను చేసింది. డిసెంబర్ 1 నుంచి కార్డ్ ద్వారా రూ. 50 వేల కంటే ఎక్కువ యుటిలిటీ బిల్లును చెల్లిస్తే దానిపై 1శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుందని ఎస్బీఐ కార్డ్ తెలిపింది. నవంబర్ 1 నుండి శౌర్య/డిఫెన్స్ క్రెడిట్ కార్డ్ మినహా అన్ని అనెసెక్యూర్డ్ క్రెడిట్ కార్డ్ పై 3.75 శాతం ఫైనాన్స్ ఛార్జీ విధించనుంది.

ఏపీలో కొత్త మెడికల్ కళాశాలలకు వీజీఎఫ్!

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్యకళాశాలలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఇవ్వడంపై నీతిఆయోగ్ సానుకూలంగా స్పందించింది. రెండు, మూడు దశల్లో 12 వైద్యకళాశాలలకు వీజీఎఫ్ ఇచ్చేలా హామీ ఇచ్చింది. వీజీఎఫ్ పై నీతి ఆయోగ్ సభ్యుడు వినోద్పాల్ తో మంత్రి సత్యకుమార్ చర్చ జరిపారు.మెడికల్ కళాశాలల నిర్వహణకు ఏడాదికి రూ.200 కోట్ల వ్యయం చేయనున్నారు. కేంద్రఆర్థిక సాయంతో పాడేరు, పిడుగురాళ్ల వైద్యకళాశాలల నిర్వహణ జరుపుతారు.

లక్ష్మివారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం



ఏపీలో సచివాలయంలో లక్ష్మివారం ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ కాబినెట్ భేటీలో పలుకీలక ప్రతిపాదనలపై మంత్రి వర్గం చర్చలు జరపనుంది. చెత్త పన్ను రద్దు, 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ, దేవాలయాలకు పాలకమండల నియామకాల గురించి, ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన ఆరు నెలల కాలానికి బడ్జెట్ ప్రవేశ పెట్టే అంశంపై చర్చించే అవకాశం ఉంది.

కొత్తూరు వెలుగు ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన ఏ.లలిత

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** కొత్తూరు :ఇటీవల జిల్లాలో జరుగుతున్న సాదారణ బదిలీల్లో భాగంగా కొత్తూరు వెలుగు ఏపిఎంగా అక్రుడు లలిత బుదవారం నూతన బాధ్యతలు చేపట్టారు ఇదివరకు ఆమె మెళియాపుట్టి మండలంలో ఏపీఎంగా పనిచేసి బదిలీపై కొత్తూరు ఏపిఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏపీఎం లలిత స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మండలం లోని స్వయం సహాయక సంఘాల బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు,అధికారులు, వెలుగు సీసీలు, గ్రామసంఘాల అధ్యక్షులు,ఎం.ఎం.ఎస్ అధ్యక్షులు పూర్తి సహాయ, సహకారాలును తనకు అందించాలని ఆమె కోరారు.

ఏపీలో మద్యం దుకాణాలకు 57,709 దరఖాస్తులు

మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవటానికి ఈ రోజు, రేపు మాత్రమే సమయం

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. బుధవారం రాత్రి వరకు 57,709 దరఖాస్తులు అందాయి. బుధవారం ఒక్కరోజే 16,361 వచ్చాయి. రుసుముల రూపంలో ప్రభుత్వానికి రూ. 1,154.18 కోట్ల ఆదాయం సమకూరింది. ఎక్సైజ్ శాఖ దరఖాస్తుల గడువును ఈ నెల 11వరకు పొడిగించింది. గురు,శుక్రవారాల్లో మరో 40 వేల వరకూ దరఖాస్తులు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

గంజాయి కేసులో 8గురు ముద్దాయిలు అరెస్టు

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

గంజాయి కేసులో 8గురు నిందితుల అరెస్టు చేసిన నెల్లిమర్ల పోలీసులు

రూ.40 వేలు విలువైన 8కిలోల గంజాయి, 2 మోటారుసైకిళ్ళు, 7 సెల్ ఫోన్లు సీజ్

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం నెల్లిమర్ల చంపావతి నది పరివాహక ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న, సేవిస్తున్న 8గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 8 కిలోల గంజాయి, 2 మోటారు సైకిళ్ళు మరియు 7 సెల్ ఫోన్లను నెల్లిమర్ల పోలీసులు సీజ్ చేసి, నిందితులను రిమాండుకు తరలించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అక్టోబరు 9న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – అనకాపల్లి జిల్లా, చోడవరం గ్రామానికి చెందిన (ఎ-1) సురభి పార్థసారధి (ఎ-2) జ్యోతుల బద్రినాథ్ అనే ఇద్దరు వ్యక్తులు, అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలానికి చెందిన (ఎ-3) కొర్ర భాస్కరరావు అనే వ్యక్తి వ్యక్తితో కలసి విజయనగరం జిల్లా నెల్లిమర్ల గ్రామంలోగల చంపావతి నదీ పరివాహక ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నట్లుగా, కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లుగా నెల్లిమర్ల పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారంపై నెల్లిమర్ల ఎస్ఐ గణేష్ మరియు సిబ్బంది రైడ్ చేసి, ఎనిమిదిమంది నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 8 కిలోల గంజాయి, 7 సెల్ ఫోన్లు, రెండు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితుల్లో (ఎ-1) అనకాపల్లి జిల్లా చోడవరంకు చెందిన సురభి పార్థసారధి (ఎ-2) అనకాపల్లి జిల్లా చోడవరంకు చెందిన జ్యోతుల బద్రినాథ్ (ఎ-3) అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కొర్ర భాస్కరరావు (ఎ-4) కృష్ణా జిల్లా కానుమూరు గ్రామానికి చెందిన గుంటూరు తేజ (ఎ-5) నెల్లిమర్ల మండలం దివకులపేటకు చెందిన కురుమునెల్లి గణేష్ (ఎ-6) విశాఖపట్నం సిటీ శివాజీపాలెంకు చెందిన డొప్ప అనుదీప్ (ఎ-7) విశాఖపట్నం సిటీ పాండురంగాపురంకు చెందిన సామిరెడ్డి రఘు చరణ్ (ఎ-8) విజయగరం శివాలయం వీధికి చెందిన అంధవరపు ఈశ్వరరావు అను వ్యక్తులు ఉన్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో నిందితులు ఎ-1 సురభి పార్థసారధి, ఎ-2 జ్యోతులు బద్రినాథ్ అనే నిందితులకు ఎ-3 కొర్ర భాస్కరరావు గంజాయి సప్లై చేసే వారని విచారణలో వెల్లడయ్యిందన్నారు. ఎ-4 నుండి ఎ-8 అయిన గుంటూరు తేజ, కరుమునెల్లి గణేష్, డొప్ప అనుదీప్, సామిరెడ్డి రఘు చరణ్, అంధవరపు ఈశ్వరరావు అనే నిందితులు గంజాయి సేవించేందుకు అలవాటు పడిన వ్యక్తులుగా గుర్తించి, అరెస్టు చేసామన్నారు. ఈ కేసులో గంజాయి విక్రయించే వారితో సహా, గంజాయి సప్లై చేసిన వారిని, వినియోగించిన వారిని కూడా అరెస్టు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టరు జి.రామకృష్ణ, నెల్లిమర్ల ఎస్ఐ గణేష్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

అశోక విజయ దశమిని ఘనంగా జరుపుకోవాలి

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: నేటిశుభోదయ: అక్టోబర్ 10 :– అక్టోబర్ 12న సామ్రాట్ అశోక విజయ దశమిని ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా కల్పితాలు కాకుండా నిజమైన చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. అశోక చక్రవర్తి కళింగ యుద్ధం కంటే ముందు రాజ్యకాంక్షతో యుద్ధాలు చేస్తూ రక్తాన్ని ఏరులై పారిస్తూ ఉండేవారన్నారు. కళింగ యుద్ధాన్ని చూసి బౌద్ధ బిక్షువు బోధనతో అర్థాన్ని స్వీకరించారన్నారు. ఆ రోజు నుండి తాను గాని, తన వంశస్థులు గానీ యుద్ధాన్ని నిషేధిస్తున్నట్టు అశోకుడు పేర్కొన్నారన్నారు. శాంతి ద్వారా మాత్రమే ప్రజలు సమానంగా, స్వతంత్రంగా, సంతోషంగా జీవిస్తారని తాను నమ్ముతూ హింసా విధానాన్ని వదిలేశాడని అశోకుడు చేసిన వాగ్దానమే విజయదశమి అని, ఈ పండగను వేల సంవత్సరాలుగా మన పూర్వికులు నిర్వహించు కుంటున్నారన్నారు.శాంతి, స్వాతంత్రము, సమానత్వము అనే ప్రయోజనాల మీద సమాజ నిర్మాణం జరగాలని కోరుకున్నదే ఈ విజయదశమి పండగ అన్నారు. దీన్నే ఆశోక విజయదశమి అని లేదా దమ్మ విజయ దినోత్సవంగా కూడా జరుపుకుంటున్నారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 1956 అక్టోబర్ 14న మహారాష్ట్రలోని నాగ్పూర్లో 6 లక్షల మంది అనుచరులతో కలిసి బౌద్ధ మతాన్ని స్వీకరించారని, తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి విజయ దశమికి నాగ్పూర్లో లక్షల మంది బౌద్ధులు సమావేశమవుతుంటారని తెలిపారు. దేశ ప్రజలంతా నిజమైన చరిత్రను తెలుసుకుని దేశ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుల ఆశయాలు ముందుకు తీసుకపోవాలన్నారు.

మద్యం టెండర్లు విషయంలో పారదర్శకంగా ఉండాలి.

మద్యం టెండర్లలో విషయంలో ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుంటే సహించను.

ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చే ఎలాంటి చర్యలు ఉపేక్షించను.

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** పొలిటికల్ గవర్నెన్స్ అంటే ప్రజల్ని ఇబ్బంది పెట్టడంకాదు. పొలిటికల్ గవర్నెన్స్ అంటే ఇన్నింటిలోనూ తలదూర్చుటం కాదు. 30 జిల్లాల ఏర్పాటు అంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు. –సీఎం చంద్రబాబు

సదరం స్లాట్ బుకింగ్ ఓపెన్ అయ్యాయి



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** అక్టోబర్ – డిసెంబర్ 2024 సంబంధించి సదరం సర్టిఫికెట్ వికలాంగుల ధ్రువీకరణ పత్రము వరకు స్లాట్ బుకింగ్ ఓపెన్ అయ్యాయి. గతంలో సదరం స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పుడు స్లాట్ అలాట్మెంట్ అయ్యే అవకాశం ఉన్నది. స్లాట్ తేదీ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ రూపంలో వస్తుంది లేదా మీ యొక్క స్లాట్ బుకింగ్ రసీదులో ఉన్న సదరం ఐడి ను కింద ఇవ్వబడిన లింక్ లో ఎంటర్ చేసి ప్రస్తుత సదరం స్టేటస్ ను తెలుసుకోవచ్చు. సదరం స్లాట్ ఎక్కువ కాలం అందుబాటులో ఉండవు కనుక అందుబాటులో ఉన్న సమయంలోనే అందరూ బుకింగ్ చేసుకోగలరు.

మోపిదేవి, మస్తాన్ రావులకు కీలక పదవులు

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** వైసీపీకి ఇటీవల రాజీనామా చేసిన మాజీ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు టీడీపీలో చేరారు. ఉండవల్లిలో నివాసంలో సీఎం చంద్రబాబు సమక్షంలో వీరు తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మోపిదేవి, మస్తాన్ రావుకు పార్టీ కండువాలు కప్పి చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. ఆగస్టులో ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్రావు తమ పదవులకు రాజీనామా చేశారు. వారి రాజీనామాలను రాజ్యసభ ఛైర్మన్ ఆమోదించారు. అంతకముందు వీరిద్దరూ ఎంపీ పదవులతోపాటు వైసీపీకి కూడా రాజీనామా చేశారు.వీరికి టీడీపీలో కీలక పదవులు లభిస్తాయని చెబుతున్నారు.

రతన్ టాటా వారి మృతికి సంతాపం తెలిపిన రాష్ట్ర మంత్రి మండలి

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా వారి ఆకస్మిక మృతి పట్ల, గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో.. రాష్ట్ర మంత్రి మండలి నివాళులు అర్పించింది...

ఆంధ్రప్రదేశ్ లో యధావిధిగా స్విగ్గీ సేవలు

విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ) :హోటల్ అసోసియేషన్, స్విగ్గి మధ్య జరిగిన చర్చలు సఫలం కావడంతో బాయ్ కాట్ నిర్ణయాన్ని హోటల్ అసోసియేషన్ వెనక్కి తీసుకుంది. హోటల్ అసోసియేషన్ పెట్టిన డిమాండ్లకు స్విగ్గి యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. నవంబర్ 1 నుంచి కొత్త పాలసీ అమలుకు ఇరు వర్గాలు ఒప్పందం చేసుకున్నాయి.

శంకబ్రత బాగ్చీ వారు విశాఖ పోలీస్ కమిషనర్ గా

భాధ్యతలు తీసుకున్న నాటి నుండి

విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ) :విధి నిర్వహణలో నగరంలో పర్యటిస్తున్నప్పుడు దయనీయమైన స్థితిలో ఉన్న ఒంటరి మహిళలు, అభాగ్యులను చూసి వెంటనే స్పందించి స్థానిక పోలీసుల ద్వారా ఎ.యు.టి.డి షెల్టర్ హెూమ్స్ కి అప్పగిస్తూ సహకరిస్తున్నారు. ఈరోజు 10%వ% అక్టోబర్ ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా జరుపుతున్న విషయాన్ని తెలియజేసి పోలీస్ డిపార్ట్మెంట్ తరపున మద్దతు కోరగా వెంటనే ఎ.యు.టి.డి, జి.వి.యం.సి షెల్టర్ల సిబ్బందిని ఆహ్వానించారు. షెల్టర్లలో ఉన్న రెసిడెంట్స్ తో పాటు వెళ్ళి కలవడం జరిగింది. ఈక్యాంపెయిన్ ఉద్దేశ్యం వివరించి, రోజూ వారీ చేస్తున్న పనిలో పోలీస్ డిపార్ట్మెంట్ తో ఎదురవుతున్న సవాళ్ళను తెలియజేయడం జరిగింది. అక్టోబర్ చివరి శనివారం నాడు స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, పోలీసు సిబ్బందితో జరగబోయే సమావేశంలో ఎ.యు.టి.డి ని ఆహ్వానిస్తామని, అందరి సమక్షంలో చర్చిద్దామని హామీ ఇచ్చారు. బాగా పనిచేయండని ప్రోత్సహించారు.

అమెరికా పర్యటనకు వెళ్లనున్న మంత్రి లోకేష్..

అమరావతి: ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 25 నుంచి నవంబరు 1 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. నారా లోకేశ్ శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో ఐటీ సర్వ్ సినర్జీ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ కాన్ఫరెన్స్ సందర్భంగా, ఏపీకి పెట్టుబడులు ఆకర్షించేందుకు వివిధ కంపెనీల ప్రతినిధులతో లోకేశ్ సమావేశం కానున్నారు. ఏపీలో ఇటీవలే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం%౫% రాష్ట్రంలో పరిశ్రమలు, ఐటీ పురోగతికి వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో లోకేశ్ అమెరికా పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. అమెరికా పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ ప్రముఖ టెక్ కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా లోకేశ్ పర్యటన కొనసాగనుంది.

కొండా సురేఖపై పరువు నష్టం దావా వేసిన కేటీఆర్

హైదరాబాద్, : మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. గురువారం నాంపల్లి ప్రత్యేక కోర్టులో ఆయన తరపు న్యాయవాది ఉమామహేశ్వరరావు దీనికి సంబంధించిన పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమా, దాసోజు శ్రవణ్ను సాక్షులుగా ఉన్నట్లు తెలిపారు. కాగా, దీనిపై విచారణను అక్టోబర్ 14కు వాయిదా వేసింది కోర్టు. ఇటీవల కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ సినీరంగంలోని పలువురిని ప్రస్తావిస్తూ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీంతో కేటీఆర్ ఆమెకు లీగల్ నోటీసులు పంపారు. తనపై మంత్రి చేసిన ఆరోపణలను కేటీఆర్ ఖండించారు. తనకు సంబంధం లేని ఫోన్ ట్యాపింగ్ పై అసత్యాలు మాట్లాడారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ తోపాటు నాగచైతన్య, సమంత విడిపోవడానికి ప్రధాన కారణం కేటీఆర్ అంటూ దురుద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. కేవలం తన గౌరవానికి, ఇమేజ్కి భంగం కలిగించాలనే లక్ష్యంతోనే అడ్డగోలుగా వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ లీగల్ నోటీసుల్లో పేర్కొన్నారు. కేవలం రాజకీయ కక్షతో, రాజకీయ ప్రయోజనాల కోసం తన పేరును కొండా సురేఖ వాడుకుంటున్నారని మండిపడ్డారు. మహిళ అయి ఉండి సాటి మహిళ పేరును, సినిమా నటుల పేరును వాడుకుని వారి వ్యక్తిత్వ హననానికి కూడా పాల్పడటం దురదృష్టకరమని ధ్వజమెత్తారు. ఒక మంత్రిగా కొండా సురేఖ తన మంత్రి హెూదాను దుర్వినియోగం చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ఎలాంటి సాక్ష్యాలు లేకుండా కొండా సురేఖ చేసిన అసత్య పూరిత వ్యాఖ్యలు, దురుద్దేశ పూరిత మాటలు మీడియా, సోషల్ మీడియాలోని విస్తృతంగా ప్రచారమయ్యాయని, ఎలాంటి సాక్ష్యాధారాలు చూపించకుండా అడ్డగోలుగా మాట్లాడిన కొండ సురేఖ ఒక మంత్రి అని.. ఆమె చేసిన వ్యాఖ్యలను సాధారణ ప్రజలు నిజాలుగా భ్రమపడే అవకాశం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రిగా తన సహచర అసెంబ్లీ సభ్యుడనే సోయి లేకుండా మాట్లాడటం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. అబద్ధాలు, అసత్యాలు దురుద్దేశపూర్వకంగా మాట్లాడినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి దురుద్దేశపూర్వక, చిల్లర మాటలు మాట్లాడవద్దని హెచ్చరించారు. 24 గంటల్లోగా క్షమాపణ చెప్పకుంటే చట్ట ప్రకారం పరువు నష్టం దావాను వేయడంతో పాటు క్రిమినల్ కేసు వేస్తామని కేటీఆర్ ఇటీవల స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు, ప్రముఖ నటుడు నాగార్జున కూడా కొండా సురేఖపై క్రిమినల్ పరువు నష్టం దావా వేశారు. దీంతో కోర్టు ఆమెకు నోటీసులు జారీ చేసింది. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, చట్టప్రకారం కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని నాగార్జున తన పిటిషన్లో కోరారు.

'మేక్ ఇన్ ఇండియా' ఏమైంది?

గత పది సంవత్సరాల క్రితం దేశమంతా హోరెత్తిన 'మేక్ ఇన్ ఇండియా' (భారత్‌లో తయారీ) మూగబోయింది. మేక్ ఇన్ ఇండియా గుర్తు అయిన ముందుకు అడుగు వేసే సింహం కదలకపోగా వెనకడుగు వేస్తున్నట్లు వుంది. 2014 సెప్టెంబర్ 25న ఈ పథకాన్ని ప్రారంభించినప్పుడు 2024 నాటికి మూడు లక్ష్యాలను సాధించాలని నిర్ణయించుకున్నారు. అవి ఒకటి, తయారీ రంగం వృద్ధి రేటును సంవత్సరానికి 12 నుండి 14 శాతానికి పెంచడం. రెండు, 2022 నాటికి ఆర్థిక వ్యవస్థలో పది కోట్ల మందికి అదనపు ఉద్యోగాలు ఇవ్వడం. మూడు, దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఉత్పాదక రంగం వాటాను 25 శాతానికి పెంచడం. 'అనుకున్నదొక్కటి అయ్యిందొక్కటి' లాగా ఈ పథకం అమలు తీరు వుంది. అందుకే పది సంవత్సరాలు పూర్తయినా 'మేక్ ఇన్ ఇండియా' సాధించింది ఏమిటో కేంద్ర ప్రభుత్వం, దాని అధినాయకులు చెప్పడంలేదు. భారత దేశాన్ని ప్రపంచ అభివృద్ధి చెందిన దేశాల సరసన కూర్చోబెట్టాలంటే దేశీయ తయారీ రంగం అభివృద్ధి కావాలని అందుకు దేశంలోనే ఉత్పత్తి చేయడంపై దృష్టి పెట్టి, దిగుమతులను తగ్గించాలని పది సంవత్సరాల క్రితం కొత్తగా అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రకటించింది. దానికి 'మేక్ ఇన్ ఇండియా' అని పేరు పెట్టి 15 తయారీ రంగాలు, 12 సేవారంగాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించారు. అందులో ఆటోమొబైల్స్, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్, పునరుత్పాదక ఇంధన రంగాలపై ప్రత్యేక కేంద్రీకరణ చేయనున్నట్లు చెప్పారు. ఈ రంగాల్లో సాధించే పురోభివృద్ధి వల్ల పై మూడు లక్ష్యాలను సాధించి ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని నిలిపి 'విశ్వగురువు'గా అవతరిస్తామని చెప్పారు. వాస్తవానికి ఈ ఆలోచన మోడీ లేదా ఆయన ప్రభుత్వానిది కాదు, ప్రపంచ బ్యాంకుది. ప్రపంచమంతటా ఒకే తరహా ప్రైవేటీకరణ విధానాన్ని అమలు చేయడానికి ప్రపంచబ్యాంకు రూపొందించిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే దానికే 'మేక్ ఇన్ ఇండియా' అని ముద్దు పేరు పెట్టారు. ఈ పథకం దేశ స్వావలంబన విధానానికి పూర్తి భిన్నమైంది. జాతీయోద్యమ స్ఫూర్తికి విరుద్ధమైంది. బ్రిటిష్ వలస పాలన కాలంలో దేశంలోని సహజ వనరులను, శ్రామికుల శ్రమను లూటీ చేసి, దేశీయ పరిశ్రమలను ఏ రకంగా సర్వనాశనం చేశారో ఆలాగే మరోసారి కొల్లగొట్టడానికి సామ్రాజ్యవాద దేశాలు రూపొందించిన ముసుగు ఇది. నకిలీ జాతీయ వాదులు ఎత్తుకున్న మరో మోసపూరిత విధానం, నినాదం 'మేక్ ఇన్ ఇండియా'. దేశంలో 1991 తర్వాత అనుసరించిన ప్రపంచీకరణ విధానాల వల్ల కొన్ని రంగాల్లో సాధించిన అభివృద్ధి తీవ్రమైన అసమానతలతో కూడుకున్నది. ఒకవైపు దేశ సంపద పెరుగుతున్నట్లు లెక్కలు చెబుతుంటే మరోవైపు నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు తీవ్రమయ్యాయి. సందప కొద్దిమంది దగ్గరే పోగైంది. ప్రఖ్యాత ప్రపంచ ఆర్థికవేత్త ప్రొఫెసర్ పికెటి బృందం చెప్పిన ప్రకారం 1924 నాటి కంటే 2024 నాటికి దేశంలో ఆర్థిక అసమానతలు ఎక్కువగా పెరిగాయి. ఐ.టి రంగంలో గత రెండు దశాబ్దాల్లో సాధించిన వృద్ధి వల్ల 2013 నాటికి భారత ఆర్థిక వ్యవస్థలో సేవల రంగం వాటా 57 శాతానికి పెరిగినప్పటికీ, ఆ రంగం అతి తక్కువ మందికి మాత్రమే ఉద్యోగాలను కల్పించింది. ప్రస్తుతం ఆ రంగంలో ఉపాధి అవకాశాలు మరింతగా తగ్గిపోతున్నాయి. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థలో తయారీ రంగం వాటా కేవలం 15 శాతం మాత్రమే ఉంది. దేశ జనాభాలో సగం మందికి పైగా వ్యవసాయ రంగంపై ఆధారపడి వున్నారు. అయితే ఆ రంగం గత కొన్ని దశాబ్దాలుగా తీవ్ర సంక్షోభంలో వుంది. నిరుద్యోగం, వలసలు పెద్ద ఎత్తున పెరిగిపోయాయి. ఈ పరిస్థితులకు కారణమైన ప్రపంచ బ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలను సమీక్షించకుండా ఆ బ్యాంకు చెప్పిన 'మేక్ ఇన్ ఇండియా' ఎలా పరిష్కారం అవుతుంది? దేశంలో తయారీ (ఉత్పత్తి) పరిశ్రమలను పెంచడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా, వేగంగా అభివృద్ధి సాధిస్తుందని బిజెపి నాయకులు చెప్పారు. రోగం ఒకటైతే మందు మరొకటి వేశారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా తయారీ రంగాన్నీ అభివృద్ధి చేస్తామని చెప్పి రైల్వే, బీమా, రక్షణ, వైద్య పరికరాల తయారీలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు భారీగా అనుమతించారు. కీలకమైన రక్షణ రంగంలో అప్పటి వరకు 49 శాతంగా ఉన్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 74 శాతానికి పెంచి తమ నిజమైన 'దేశభక్తి'ని చాటుకున్నారు. నిర్మాణం, రైల్వే, ఇతర మౌలిక సదుపాయాల రంగాలలోకి నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించారు. ఈ విదేశీ పెట్టుబడికి సేవలు చేయడానికి 'ఇన్వెస్టర్ ఫెసిలిటేషన్ సెల్'ను ఏర్పాటు చేశారు. దేశంలోకి పెట్టుబడి వచ్చినప్పటి నుండి తిరిగి వెళ్లే వరకు అవసరమైన అన్నిరకాల సేవలను ఈ సెల్ చేస్తుంది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరుతో విదేశీ పెట్టుబడులు దేశంలో వ్యాపారం చేసుకోవడానికి అవసరమైన అనుమతులు, లైసెన్స్‌లు, విద్యుత్ సదుపాయం, పన్నుల చెల్లింపులు, ఒప్పందాలకు అవసరమైన అన్ని రకాల సేవలు (ఊడిగం) చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఇందులో ఆసక్తికరమైన 'దివాలా తీయడం' సేవ కూడా వుంది. దివాలా తీయడానికి కూడా సేవలు అందించే ఏర్పాట్లు ఈ పుణ్యభూమిలో తప్ప ఎక్కడ వుండవేమో! ఈ విధానాలను మూడు 'పి' లుగా (పబ్లిక్ (ప్రభుత్వం) ప్రైవేట్ పార్టనర్‌షిప్) పిలుచుకున్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల నాలుగో 'పి' కూడా చేర్చారు. 'పదకొండు ప్రభుత్వ అనుమతులను లేదా సేవలను సింగిల్-విండో ద్వారా చేసిపెడుతున్నారు. ఇన్ని రకాల సేవలు పొందిన విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులు ఐదు పారిశ్రామిక కారిడార్ల ద్వారా పారిశ్రామిక, పట్టణీకరణ అభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు. ఢిల్లీ-ముంబై, అమృత్‌సర్-కోల్‌కొతా, చెన్నై-బెంగళూరు, వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడార్లు, బెంగళూరు-ముంబై ఆర్థిక కారిడార్లను ఏర్పాటు చేశారు. స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, స్మార్ట్ సిటీలు, అమృత్ కాల్, స్వచ్ఛ భారత్ అభియాన్, సాగరమాల ఇలా ఒకటేమిటి అనేక పేర్లు పెట్టి దేశాన్ని ఊదరగొట్టారు. ఇంత చేసి సాధించింది ఏమిటంటే తిరోగమనం. నేషనల్ అకౌంట్స్ స్టాటిస్టిక్స్ (ఎన్.ఎ.ఎస్) ప్రకారం తయారీ రంగం వాస్తవ అభివృద్ధి రేటు 2001-12లో 9.1 శాతం వుండగా, మేక్ ఇన్ ఇండియా అమలులోకి వచ్చిన 2012-23లో 5.5 శాతానికి పడిపోయింది. జిడిపిలో తయారీ వాటా 25 శాతానికి పెంచాలనే ఈ పథకం లక్ష్యం ఇప్పటికీ 17-18 శాతానికి దాటలేదు. తయారీ రంగంలో ఉద్యోగ అవకాశాలను పెంచడం ద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. తయారీ రంగంలో 2011-12లో ఉద్యోగ అవకాశాలు 12.6 శాతం వుండగా 2022-23 నాటికి 11.4 శాతానికి పడిపోయింది. మన రాష్ట్రంలో 2018-19లో 10.6 శాతంగా వున్న ఉపాధి అవకాశాలు 2023-24 నాటికి 9.6 శాతానికి పడిపోయాయి. అలాగే కర్ణాటకలో 11.7 నుండి 10.9 శాతానికి, తమిళనాడులో 18.7 నుండి 15.9 శాతానికి, పశ్చిమ బెంగాల్‌లో 18.7 నుండి 16.7 శాతానికి ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. దేశంలో వ్యవసాయం తర్వాత అత్యధికమంది ఉపాధి పొందుతున్నది అసంఘటిత రంగంలో. ఈ రంగంలో 2015-16లో 38.8 మిలియన్ల మంది ఉపాధి పొందుతుంటే 2022-23 నాటికి 30.6 మిలియన్లకు అంటే సుమారు ఎనిమది లక్షల మంది ఉపాధి కోల్పోయారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో భారతదేశ ఎగుమతులు 2013-14లో 25.2 శాతం వుండగా, 2013-24లో 22.7 శాతానికి పడిపోయాయి. దిగుమతులు మాత్రం 602.98 మిలియన్ డాలర్ల నుండి 2022 నాటికి 756.68 మిలియన్ డాలర్లకు పెరిగాయి. పట్టణాల్లో ఉపాధి తగ్గిపోవడంతో వ్యవసాయంపై ఆధారపడే వారి సంఖ్య పెరిగింది. 2018-19లో 42.5 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడితే 2022-23లో 45.8 శాతానికి పెరిగింది. ఈ పది సంవత్సరాల్లో అభివృద్ధి సాధించక పోగా దేశ సహజ వనరులు పెద్ద ఎత్తున లూటీ అయ్యాయి. వ్యవసాయ యోగ్యమైన భూమిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం పెరిగింది. ఒక్కో కార్పొరేట్ కంపెనీకి వేల ఎకరాల భూమిని ఇచ్చేస్తున్నారు. పారిశ్రామిక కారిడార్ల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భూ బ్యాంక్ విధానం పేరుతో చిన్న, సన్నకారు రైతుల భూములను అతి చౌకగా కాజేశారు. దీనివల్ల ఇప్పటికే ఆహారధాన్యాల కొరత ఏర్పడింది. రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశం ఉంది. గతంలో అమెరికా నుండి పి.ఎల్-480 గోధుమలను దిగుమతి చేసుకున్న స్థితికి దేశం దిగజారుతుంది. గాలి, సూర్యరశ్మి ద్వారా విద్యుత్ ఉత్పత్తి పేరుతో గ్రామీణ ప్రాంతాలపై పడుతున్న విభిన్న ప్రతికూలతల గురించి ఎలాంటి అధ్యయనంకానీ, జాగ్రత్తలుకానీ తీసుకోవడంలేదు. పారిశ్రామికీకరణ పేరుతో పెద్ద ఎత్తున కొండలు, గుట్టలు చదును చేయడంతో పాటు సహజ వనరులను కొల్లగొడుతున్నారు. దీనివల్ల కాలుష్యం, పర్యావరణం దెబ్బ తిని ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయి. సకాలంలో వర్షాలు రాకపోవడంతో పాటు, వాతావరణంలో తీవ్రమైన మార్పులు వచ్చాయి. జాతీయోద్యమ లక్ష్యాలకు భిన్నమైన ఈ 'మేక్ ఇన్ ఇండియా' దేశాన్ని విదేశీ, స్వదేశీ కంపెనీలకు దోచిపెట్టడానికి తోడ్పడింది. మన దేశాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలనే నాటి స్ఫూర్తికి భిన్నంగా రక్షణ రంగంతో సహా అన్ని రంగాల్లోకి విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరచింది. బ్రిటిష్ కాలం నాడు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించివేసి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చడానికి, వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం సేవలు చేస్తున్నది. దేశం నిజంగా అభివృద్ధి కావాలంటే ఇప్పటికీ అత్యధిక మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలి. భూ పంపిణీ చేపట్టి గ్రామీణ ఉపాధి అవకాశాలను పెంచాలి. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రభుత్వ రుణ సదుపాయం, గిట్టుబాటు ధరలు కల్పించాలి. కుల, లింగ వివక్షలను రూపుమాపే శాస్త్రీయ విద్య, సామాజిక వ్యవస్థను అభివృద్ధి చేయాలి. పట్టణాల విస్తరణకు అవసరమైన చిన్న, మధ్యతరహా పరిశ్రమలను పెద్ద ఎత్తున స్థాపించడానికి అవసరమైన తోడ్పాటును ఇచ్చి ఉద్యోగ అవకాశాలు పెంచాలి. పరిశోధనల అభివృద్ధికి అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించాలి.

ఈ తీర్పు విలక్షణం!

ఓటర్ల మదిలో ఏముంటుందో, ఎవరికి, ఎందుకు పట్టం గడతారో ఊహించడం కష్టసాధ్యమైన విషయమని మరొకసారి నిరూపితమైంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత తాజాగా జరిగిన జమ్మూకశ్మీర్, హర్యానా ఎన్నికలు సంచలన విజయాలను నమోదు చేశాయి. ఒకటి రెండు మినహా మిగిలిన సర్వే సంస్థలన్నీ గంపగుత్తగా హర్యానాలో కాంగ్రెస్‌కు పట్టం కట్టగా, జమ్మూకశ్మీర్‌లో హంగ్ ఏర్పడే అవకాశం ఉందని తేల్చేశాయి. కాగా, ఈ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను వమ్ము చేస్తూ, ప్రజలు వినూత్నమైన తీర్పునిచ్చారు. జమ్మూకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమికి, హర్యానాలో మరొకసారి బిజెపికి అధికారాన్ని అప్పగిస్తూ తీర్పు చెప్పారు. దాదాపు పదేళ్ల తర్వాత జమ్మూకశ్మీర్ ప్రజలు సెప్టెంబర్ 18- అక్టోబర్ 1 మధ్య మూడు విడతలుగా జరిగిన ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలు అటు ప్రాంతీయ పార్టీలకు, ఇటు జాతీయ పార్టీలకు కూడా సవాల్‌గా నిలిచాయి. జమ్మూకశ్మీర్‌లో ఏళ్ల తరబడి ప్రాంతీయ పార్టీలే ఆధిపత్య చెలాయిస్తూ వస్తున్నాయి. ఎన్నికలు ఎప్పుడు జరిగినా అబ్దుల్లాలు, ముఫ్తీల మధ్య పోటీ హోరాహోరీగా సాగుతుంది. ఈసారి వీటితో పాటు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీల ప్రభావం కూడా బాగా కనిపించింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసి, జమ్మూ కశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడంతో రాజకీయ సమీకరణలు కూడా మారాయి. జాతీయ సమగ్రత, భద్రత దృష్ట్యా తాము తీసుకున్న ఈ నిర్ణయం జమ్మూ కశ్మీర్ ప్రజలకు ఉజ్వల భవితను ప్రసాదిస్తుందని బిజెపి సగర్వంగా చెప్పుకోగా, ఆర్టికల్ 370 రద్దును కాంగ్రెస్ గట్టిగా ప్రతిఘటిస్తూ, అధికారంలోకి వస్తే జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని స్పష్టం చేసింది. నిరుద్యోగం, జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా, ధరల పెరుగుదల వంటి అంశాలు ఓటర్లపై ప్రభావం చూపాయి. గత ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌ను కాదని విడిగా పోటీ చేసి పరాజయం పాలైన కాంగ్రెస్ ఈసారి ఎన్‌సితో జత కట్టి బరిలోకి దిగడం లాభించింది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఆధిక్యం స్పష్టంగా కనిపించింది. ఇక 2014లో పిడిపి తో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి ఈసారి విడిగా పోటీ చేసి, గతంలో కంటే ఎక్కువ సీట్లనే సంపాదించుకుంది. ఈసారి పిడిపి అంతగా ప్రభావం చూపకపోగా, జమ్మూకశ్మీర్, హర్యానాలలో ఒంటరిగా పోటీ చేసిన ఆప్.. దోడా స్థానం నుంచి గెలిచి కశ్మీర్‌లో ఖాతా తెరిచింది. సోపోర్ ప్రాంతంలోని 10 నియోజక వర్గాల్లో స్వతంత్ర అభ్యర్థుల్ని పోటీకి నిలిపిన జమాతే ఇస్లామీ (జమ్మూకశ్మీర్) ప్రభావం కూడా ఈ ఎన్నికల్లో అంతగా కనిపించలేదు. హర్యానాలో రెండు పర్యాయాలుగా అధికారంలో ఉన్న బిజెపి, హ్యాట్రిక్ సాధించడం విశేషమే. లోక్‌సభ ఎన్నికలకు ముందు మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి దింపి, సైనీకి ఆ పదవి కట్టబెడుతూ బిజెపి చేసిన ప్రయోగం వికటించింది. అంతకు ముందు పదికి పది స్థానాలు గెలుచుకున్న బిజెపి, ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఐదు స్థానాలకే పరిమితమైంది. అసెంబ్లీ ఎన్నికలు వచ్చే సరికి ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందనీ, కాంగ్రెస్ గెలుపు ఖాయమనీ ప్రచారం జరిగింది. దీంతో కమలనాథులు హర్యానాలో గెలుపుకోసం చెమటోడ్చారు. జాట్లలో అధిక సంఖ్యాకులు కాంగ్రెస్‌కు మద్దతు పలకడంతో మిగిలిన కులాల ఓట్లు రాబట్టేందుకు బిజెపి రచించిన వ్యూహాలు ఫలించాయనడానికి తాజా ఫలితాలే నిదర్శనం. గడచిన లోక్‌సభ ఎన్నికల్లో 'అబ్ కి బార్ చార్ సౌ పార్' నినాదంతో పోటీ చేసిన బిజెపి, ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మేజిక్ ఫిగర్‌ను సాధించలేకపోయింది. తాజాగా జరిగిన ఎన్నికల్లో జమ్మూ కశ్మీర్‌లో ఓటమిని మూటగట్టుకుని, హర్యానాలో మూడో దఫా గెలిచిన కమలనాథులకు ముసళ్ల పండుగ ముందుంది. త్వరలో మహారాష్ట్ర, జార?ండ్, ఢిల్లీ రాష్ట్రాలకు, వచ్చే ఏడాది బీహార్‌కు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బిజెపి నేతల వ్యూహాలు ఎలా ఉంటాయో వేచి చూడవలసిందే. వీటితో పాటు ఉత్తరప్రదేశ్‌లో పది అసెంబ్లీ సీట్లకు త్వరలో జరగబోయే ఉప ఎన్నికలు కూడా ఆసక్తి గొలుపుతున్నాయి.

పెరుగుతున్న వ్యవసాయ కూలీలు తగ్గుతున్న గ్రామీణ ఉపాధి!

నేటికీ వ్యవసాయ రంగం దేశానికి కీలకంగా ఉంది. సేద్యపు పనుల్లో, పంటల ఉత్పత్తిలో వ్యవసాయ కూలీలు, చిన్న, సన్నకారు రైతాంగం ముఖ్య భూమిక వహిస్తున్నారు. వీరు పొలంలో కష్టపడితేనే సేద్యం ముందుకు సాగుతుంది. ప్రజల అవసరాలు తీర్చే విధంగా ఆహార పంటల ఉత్పత్తి జరుగుతుంది. వ్యవసాయ రంగానికి ఇంత కీలకమైన వ్యవసాయ కూలీల, చిన్న రైతుల పరిస్థితులు మాత్రం దుర్భరంగా మారాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం భూమి లేని వ్యవసాయ కూలీల సంఖ్య 14 కోట్లుగా ఉంది. ఇప్పుడు ఈ వీరి సంఖ్య బాగా పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో 35.5 కోట్ల మంది కూలీలు ఉండగా, వారిలో 61.5% మంది వ్యవసాయ రంగంలో, 20% పారిశ్రామిక రంగంలో పని చేస్తున్నారు. మిగతా కూలీలు వివిధ రంగాల్లో పని చేస్తున్నారు. దేశంలో వ్యవసాయ కూలీల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణం పాలకు ప్రభుత్వాలే. పాలకుల విధానాల మూలంగా వ్యవసాయం గిట్టుబాటు కాక రైతాంగం అప్పుల పాలై ఉన్న కొద్ది పాటి భూమిని అమ్ముకుని ఇతరుల పొలాల్లో కూలీలుగా పని చేస్తున్నారు.

వ్యవసాయ రంగంలో మహిళలు

దేశ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజల్లో 72% మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం దేశంలోని 84% మంది మహిళలు జీవనాధారం కోసం వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారు. అందులో 33% రైతులు కాగా, 47% మంది రైతు కూలీలు ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలోని మొత్తం మహిళా కార్మికుల్లో 55% మహిళలు కూలీలుగా ఉన్నారు. 24% మంది సాగు చేసే రైతులుగా ఉన్నారు. ఇప్పుడు దేశంలో మహిళా కార్మికుల సంఖ్య గణనీయంగా పెరిగి ఉంటుంది. 2011 తర్వాత జనాభా లెక్కలు జరగక పోవటంతో వివరాలు అందుబాటు లేవు. వ్యవసాయ పనులు సీజనల్ వారీగా జరుగుతాయి. నాట్లు, కోతలు, కుప్పలు వేయటం, నూర్చటం, రబీలో వరి నాట్లతో పాటు మొక్కజొన్న, జొన్న తదితర పంటల విత్తనాలు వేయటం, ఆ పంటలు కోయటం సీజన్ పనులుగా ఉన్నాయి. ఈ పంటలతో పాటు మిర్చి, పత్తి, వేరుశనగ పంటలు కూడా సాగు చేస్తున్నారు.

1990 వరకు సంవత్సరంలో వ్యవసాయ పనులు 120 రోజుల వరకు ఉండేవి. క్రమంగా కూలీల సంఖ్య పెరగటం, ప్రాంతాలను బట్టి పనులు ప్రారంభం కావటం, ముందుగా పనులు ప్రారంభమైన ప్రాంతాలకు మిగతా ప్రాంతాల పేదలు పనులకు వెళ్లటంతో కూలీల సంఖ్య పెరిగి త్వరగా పనులు కావటమే కాకుండా, పని దినాలు తగ్గుతూ వచ్చాయి. ఆ తర్వాత కాంట్రాక్ట్ పని, అవసరానికి మించి సేద్యంలో యంత్రాల వినియోగంతో లభించే ఉపాధిలో సగం పని దినాలు కూలీలు కోల్పోయారు. ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల్లో యంత్రాలే 80 శాతం పైగా పనులు పూర్తి చేస్తున్నాయి. వ్యవసాయ కూలీలకు నామ మాత్రపు పనులే లభిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఒక్కో సీజన్‌లో 15 లేక 20 మించి పనులు లభించటం లేదు. సీజన్ -సీజన్ మధ్య ఏర్పడే విరామ సమయంలో ఎటువంటి పనులు ఉండవు. భారత దేశంలో వేళ్ల మీద లెక్కించబడిన వారి సంపద వేల కోట్లు పెరుగుతుంటే, పంటల ఉత్పత్తికి కారకులైన వ్యవసాయ కూలీల, కూలీ రేట్లు ఏడాదిలో 15 రూపాయల పెరుగుదల మాత్రమే ఉందని కేంద్ర కార్మిక శాఖ పరిధిలోని లేబర్ బ్యూరో చెప్పింది. 2017 నుంచి వ్యవసాయ కూలీల ఆదాయం ఎంత పెరిగిందనే దానిపై లేబర్ బ్యూరో గణాంకాలను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా బయటపెట్టింది. వ్యవసాయ రంగంలో ఉపాధి క్షీణించటం వలన పురుష కూలీలు, పేద రైతులు ఉపాధి కోసం పట్టణాలకు వలసలు పోవటంతో వ్యవసాయ రంగంలో సాగుదారులుగా, కూలీలుగా మహిళలు ముఖ్య భూమిక పోషిస్తున్నారు.

2017 వ్యవసాయ కూలీల దినసరి సగటు కూలి 266 రూపాయలుగా ఉండగా, 2022 ఆగస్టులో 342 పెరిగింది. ఈ కాలంలో ధరల సూచిక 899 పాయింట్ల నుంచి 1152 పాయింట్లకు పెరిగింది. మహిళా కూలీల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వీరి దినసరి కూలి 271 రూపాయలు మాత్రమే. కూలీ రేట్లు పెరిగినట్లు పైకి మాత్రమే కన్పిస్తుంది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పోలిస్తే వాస్తవ దినసరి వేతనం పురుషులకు 207, మహిళలకు 160 రూపాయలకు తగ్గింది. కూలీ రేట్ల నిర్ణయంలోనూ కుల వివక్ష కొనసాగుతూనే ఉందని లేబర్ బ్యూరో నివేదికలో బయటపడింది. 2022 ఆగస్టులో తీసిన లెక్కల ప్రకారం ఎస్‌సిల పురుష కూలీల రోజు వారీ సగటు కూలి 290 రూపాయలు, మహిళల కూలి 269 రూపాయలుగా ఉంది. ద్రవ్యోల్బణం, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల కోణంలో చూస్తే వీరి కూలీ రేట్లు తక్కువగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకం కూడా గ్రామీణ పేదల ఉపాధి సమస్యను పరిష్కరించలేకపోయింది. వంద దినాల పని కల్పించటంలో మోడీ ప్రభుత్వం వైఫల్యం చెందింది. జాబ్ కార్డు పొందిన వారిలో 33% మించి పనులు లభించలేదు. ఈ పథకంలో సాంకేతిక పద్ధతి అమలు చేస్తున్న ఫలితంగా పరిస్థితి గందరగోళంగా మారింది. మొబైల్ యాప్ ద్వారా కూలీల హాజరు నమోదు, కూలీల డబ్బుల చెల్లింపుల్లో జాప్యం లాంటి సమస్యలతో విసిగిపోయి చాలా మంది ఉపాధి పనులు మానుకుని వేరే పనులకు చేసుకుంటున్నారు. లభించే కూలీ కూడా చాలా తక్కువగా ఉంది. 2022లో లభించిన రోజు కూలి 209 రూపాయలు కాగా, 2023లో 218 రూపాయలుగా ఉంది. పెరిగిన ద్రవ్యోల్బణం ప్రకారం లెక్కలు వేస్తే లభించే కూలి 122 రూపాయలు మాత్రమే. ఇది వ్యవసాయ పనులకు లభించే కూలి కన్నా 100 రూపాయలు తక్కువ. ఈ కూలీ కూడా అనేక రాష్ట్రాల్లో లభించడం లేదు. పెరుగుతున్న నిరుద్యోగం వల్ల తక్కువ కూలైనా లక్షలాది గ్రామీణ పేదలు పని చేస్తున్నారు.

దీన్ని గమనిస్తే ఉపాధి సమస్య తీవ్రత తెలుస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల అతి తక్కువ ఆదాయం పొందుతూ దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు. ఆర్థిక సర్వే ప్రకారం, అనారోగ్య పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందక పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే వారికి లభించే ఆదాయం చాలక అప్పుల పాలు చేస్తున్నారు. మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్ ఆధ్వర్యంలోని జాతీయ గణాంకాల కార్యాలయం గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం 50 శాతం పైగా వ్యవసాయ కూలీ కుటుంబాలు అప్పుల్లో ఉన్నారని తేలింది. గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీల పేదరికానికి, వారి కుటుంబాలు దుర్భర పరిస్థితులకు సేద్యపు భూమికి విడదీయరాని సంబంధం ఉంది. భూమి గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉత్పత్తి సాధనం. అధికార మార్పిడి జరిగి దశాబ్దాలు గడుస్తున్నా పంట ఉత్పత్తులకు మూల కారణమైన పేదలకు సేద్యపు భూమి దక్కలేదు. అర్ధభూస్వామ్య వ్యవస్థకు ప్రాతినిధ్య వహించిన, వహిస్తున్న పాలక ప్రభుత్వాలు చేసిన భూ సంస్కరణల చట్టాలు పేదలకు భూమి పంచకపోగా, భూస్వామ్య వర్గాన్ని మరింత పటిష్ట పరిచింది. దేశం పారిశ్రామికంగా అభివృద్ధి కావాలన్నా, ఉపాధి లభించి పేదలు, పేదరికం నుంచి బయట పడాలన్నా విప్లవ భూ సంస్కరణల ద్వారా పేదలకు భూ పంపిణీ జరగాలి. భూస్వామ్య, బడా పెట్టుబడిదారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలక ప్రభుత్వాలేవి అలాం టి భూసంస్కరణలు అమలు జరపవు. ప్రజలే పోరాడి సాధించుకోవాలి.

న్యూఢిల్లీలో నితీశ్ 'షో'.. సిరీస్ భారత్ సొంతం

ఆంధ్ర క్రికెటర్ ఆల్‌రౌండ్ ప్రదర్శన

34 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్స్‌లతో 74

23 పరుగులిచ్చి 2 వికెట్లు కైవసం

రెండో టి20లోనూ భారత్ భారీ విజయం

మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ సొంతం

హైదరాబాద్‌లో చివరి మ్యాచ్

అందివచ్చి న అవకాశాన్ని రెండు చేతులా ఒడిసి పడుతూ... ఆంధ్రప్రదేశ్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి అటు బ్యాటింగ్‌లో ఇటు బౌలింగ్‌లో విజృంభించిన వేళ... బంగ్లాదేశ్‌పై భారత్ ఘనవిజయం సాధించింది. నితీశ్, రింకూ సింగ్ అర్ధశతకాలతో టీమిండియా భారీ స్కోరు చేయగా... బంగ్లాదేశ్ కనీస ప్రతిఘటన లేకుండానే పరాజయం పాలైంది. దీంతో మరో మ్యాచ్ మిగిలుండగానే భారత జట్టు టి20 సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. సిరీస్‌లోని చివరిదైన మూడో టి20 మ్యాచ్ శనివారం హైదరాబాద్‌లో జరుగుతుంది.

న్యూఢిల్లీ: టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్‌ను చిత్తు చేసిన భారత జట్టు... టి20ల్లోనూ అదే జోరు కనబర్చింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన టీమిండియా మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో సిరీస్ పట్టేసింది. స్వదేశంలో టీమిండియాకు ఇది వరుసగా 16వ సిరీస్ విజయం కావడం విశేషం. ఆంధ్ర ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి ఆల్‌రౌండ్ ప్రదర్శన ఫలితంగా... మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన రెండో టి20లో భారత్ 86 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. పరుగుల తేడా పరంగా బంగ్లాపై టీమిండియాకిదే అతిపెద్ద విజయం. మొదట బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' నితీశ్ (34 బంతుల్లో 74బీ 4 ఫోర్లు, 7 సిక్సర్లు) మెరిపించాడు. రింకూ సింగ్ (29 బంతుల్లో 53బీ 5 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధ సెంచరీ చేయగా... హార్దిక్ పాండ్యా (19 బంతుల్లో 32బీ 2 ఫోర్లు, 2 సిక్సర్లు) కూడా దూకుడుగా ఆడాడు. అనంతరం లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 135 పరుగులకే పరిమితమైంది. మహ్ముదుల్లా (39 బంతుల్లో 41బీ 3 సిక్సర్లు) మినహా ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు.

వైజాగ్ కుర్రాడి వీరవిహారం...

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు శుభారంభం దక్కలేదు. రెండు బౌండరీలతో జోరు కనబర్చిన ఓపెనర్ సంజూ సామ్సన్ (10) రెండో ఓవర్ చివరి బంతికి ఔట్ కాగా.. కాసేపటికే మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (15) అతడిని అనుసరించాడు. కెప్టెన్ సూర్యకుమార్ (8) కూడా వెనుదిరగడంతో టీమిండియా 41 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో విశాఖపట్నం కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి చక్కటి ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. బంగ్లా బౌలర్లపై ఎదురుదాడికి దిగి ఫలితం రాబట్టాడు. మహ్ముదుల్లా బౌలింగ్‌లో 6,4తో మోత ప్రారంభించిన నితీశ్... రిషాద్ వేసిన 10వ ఓవర్‌లో రెండు సిక్సర్లు బాదాడు. దీంతో 10 ఓవర్లు ముగిసేసరికి భారత స్కోరు 100 పరుగులు దాటింది. ఆడుతున్న రెండో మ్యాచ్‌లోనే భారీ సిక్సర్లతో విరుచుకుపడిన నితీశ్ 27 బంతుల్లో తొలి అంతర్జాతీయ అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. మిరాజ్ వేసిన 13వ ఓవర్‌లో నితీశ్ 6,4,2,6,6 బాది మొత్తం 26 పరుగులు రాబట్టాడు. ఇదే జోష్‌లో మరో భారీ షాట్‌కు ప్రయత్నించి నితీశ్ ఔట్ కాగా.. ఆ తర్వాత బాదే బాధ్యత రింకూ, పాండ్యా తీసుకున్నారు. వీరిద్దరూ విజృంభించడంతో భారత్ భారీ స్కోరు చేయగలిగింది.

ఆది నుంచి తడబాటే!

ఛేదన ఏ దశలోనూ బంగ్లాదేశ్ లక్ష్యం దిశగా సాగలేదు. భారత్ తరఫున బౌలింగ్ చేసిన ఏడుగురు ప్రభావవంతంగా బంతులు వేయగా... పరుగులు రాబట్టేందుకు బంగ్లా బ్యాటర్లు అష్టకష్టాలు పడ్డారు. మూడో ఓవర్‌లో పర్వేజ్ హుస్సేన్ (16)ను ఔట్ చేసి అర్ష్ దీప్ వికెట్ల పతనానికి తెరలేపగా... అది చివరి వరకు కొనసాగింది. వాషింగ్టన్ సుందర్, అభిషేక్ శర్మ, మయాంక్ యాదవ్, రియాన్ పరాగ్ కూడా ఒక్కో వికెట్ ఖాతాలో వేసుకున్నారు. బ్యాట్‌తో సంచలన ఇన్నింగ్స్ ఆడిన నితీశ్ కుమార్ రెడ్డి బంతితోనూ చెలరేగి తన కోటా 4 ఓవర్లలో 23 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: సామ్సన్ (సి) నజ్ముల్ (బి) తస్కీన్ 10బీ అభిషేక్ (బి) తన్జీమ్ 15బీ సూర్య (సి) నజ్ముల్ (బి) ముస్తఫిజుర్ 8బీ నితీశ్ కుమార్ రెడ్డి (సి) మిరాజ్ (బి) ముస్తఫిజుర్ 74బీ రింకూ సింగ్ (సి) జాకిర్ అలీ (బి) తస్కీన్ 53బీ పాండ్యా (సి) మిరాజ్ (బి) రిషాద్ 32బీ రియాన్ పరాగ్ (సి) మహ్ముదుల్లా (బి) తన్జీమ్ 15బీ సుందర్ (నాటౌట్) 0బీ వరుణ్ చక్రవర్తి (సి) పర్వేజ్ (బి) రిషాద్ 0బీ అర్ష్ దీప్ (సి) లిటన్ దాస్ (బి) రిషాద్ 6బీ మయాంక్ యాదవ్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 7, మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 221. వికెట్ల పతనం: 1-17, 2-25, 3-41, 4-149, 5-185, 6-213, 7-214, 8-214, 9-220, బౌలింగ్: మిరాజ్ 3-0-46-0బీ తస్కీన్ 4-0-16-2బీ తన్జీమ్ 4-0-50-2బీ ముస్తఫిజుర్ 4-0-36-2బీ రిషాద్ 4-0-55-3బీ మహ్ముదుల్లా 1-0-15-0. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: పర్వేజ్ (బి) అర్ష్ దీప్ 16బీ లిటన్ దాస్ (బి) వరుణ్ 14బీ నజ్ముల్ (సి) పాండ్యా (బి) సుందర్ 11బీ తౌహిద్ (బి) అభిషేక్ 2బీ మిరాజ్ (సి) (సబ్) రవి బిష్ణోయ్ (బి) రియాన్ 16బీ మహ్ముదుల్లా (సి) రియాన్ (బి) నితీశ్ 41బీ జాకీర్ అలీ (సి) సుందర్ (బి) మయాంక్ యాదవ్ 1బీ రిషాద్ (సి) పాండ్యా (బి) వరుణ్ 9బీ తన్జీమ్ (సి) పాండ్యా (బి) నితీశ్ 8బీ తస్కీన్ (నాటౌట్) 5బీ ముస్తఫిజుర్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు 11, మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 135. వికెట్ల పతనం: 1-20, 2-40, 3-42, 4-46, 5-80, 6-83, 7-93, 8-120, 9-127, బౌలింగ్: అర్ష్ దీప్ 3-0-26-1బీ నితీశ్ కుమార్ రెడ్డి 4-0-23-2బీ వాషింగ్టన్ సుందర్ 1-0-4-1బీ వరుణ్ చక్రవర్తి 4-0-19-2బీ అభిషేక్ 2-0-10-1బీ మయాంక్ యాదవ్ 4-0-30-1బీ రియాన్ పరాగ్ 2-0-16-1.

డాలస్‌లో ఘనంగా 'గాంధీ శాంతి నడక-2024'

డాలస్, టెక్సాస్: ఇర్వింగ్ నగరంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజా వద్ద ఐఎఎన్టి నిర్వహణలో "గాంధీ శాంతి నడక 2024 పేరిట ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వందలాది ప్రవాసభారతీయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐఎఎన్టి అధ్యక్షులు రాజీవ్ కామత్, మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (ఎం.జి.ఎం.ఎన్.టి) కార్యదర్శి రావు కల్వాల అతిథులకు స్వాగతం పలికారు. మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర మహాత్మాగాంధీ స్మారకస్థలి నిర్మాణంలో సహకరించిన తోటి కార్యవర్గ సభ్యులకు, ప్రజలకు, సంస్థలకు, దాతలకు, ఇర్వింగ్ నగర అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇర్వింగ్ నగర మేయర్ రిక్ స్టాఫర్ మాట్లాడుతూ "నేను ఎక్కడకు వెళ్ళినా, విదేశాలలో సైతం మీది మహత్మాగాంధీ విగ్రహం నెలకొనియున్న ఇర్వింగ్ నగరమేనా అని అడుగుతున్నప్పుడు ఆశ్చర్యంతోపాటు గర్వం కలుగుతోందన్నారు. కేవలం మహత్మాగాంధీ విగ్రహ నిర్మాణమేగాక, ఈ 18 ఎకరాల సువిశాలమైన పార్క్ సుందరీకరణలో కూడా భాగమైన ఎం.జి.ఎం. ఎన్.టి నాయకత్వానికి, ప్రజలకు ధన్యవాదాలు అన్నారు. హ్యూస్టన్ నగరంనుంచి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాన్సుల్ జెనరల్ ఆఫ్ ఇండియా డి.సి మంజునాథ్ మాట్లాడుతూ "మహాత్మాగాంధీ ఆలోచనలు, ఆశయాలు సర్వత్రా అన్నివేళలా సజీవంగా ఉంటాయి. శాంతి, సౌభ్రాతృత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహత్మాగాంధీ విగ్రహాన్ని ఇర్వింగ్ నగరంలో స్థాపించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అందరికీ హృదయపూర్వక అభినందనలు అన్నారు. ఈ వేడుకలలో ప్రత్యేకఅతిథులుగా హాజరైన ఈ మహత్మాగాంధీ విగ్రహశిల్పి బుర్రా శివ వరప్రసాద్ విజయవాడనుండి, ప్రముఖ చిత్రకారుడు జిగర్ సోని గుజరాత్ నుండి, కాపెల్ సిటీ కౌన్సిల్ మెంబర్ల గా ఎన్నికైన భారత సంతతికి చెందిన బిజు మాత్యు, రమేశ్ ప్రేమ్ కుమార్ లను, గాంధీ మెమోరియల్ గవర్నెన్స్ బోర్డు సభ్యులు రాజేంద్ర వంకావాల, రాంకీ చేబ్రోలు, వినోద్ ఉప్పు, లోకేష్ నాయుడులను డా. ప్రసాద్ తోటకూర, ముఖ్య అతిథులు, కార్యవర్గ సభ్యులు అందరూ కలసి ఘనంగా సన్మానించారు. దశమ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దాతలపేర్లతో కూడిన శిలాఫలకాన్ని కాన్సుల్ జెనరల్ ఆఫ్ ఇండియా డి. సి మంజునాథ్ ఆవిష్కరించారు. "గాంధీ శాంతి నడక 2024 ను ఇర్వింగ్ నగర మేయర్ రిక్ స్టాఫర్ ప్రారంభించే ముందు శాంతికి సంకేతంగా 10 తెల్లటి పావురాలను అందరి హర్ష ధ్వానాలు, కేరింతలమధ్య గాలిలోకి విడుదలజేశారు. నడక పూర్తయిన తర్వాత, మహాత్మాగాంధీ విగ్రహానికి అందరూ పుష్పాంజలి ఘటించి అల్పాహారం ఆరగించి, ఫోటోలు తీసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈనాడు దినపత్రిక (ఆంధ్రప్రదేశ్, న్యూ ఢిల్లీ, కర్ణాటక) సంపాదకులు ఎం. నాగేశ్వరరావు మహాత్మాగాంధీ స్మారక స్థలిని సందర్శించి చాలా అద్భుతంగా ఉందని మెచ్చుకుంటూ ఈ విగ్రహనిర్మాణ సాకారంలో అవిరళ కృషిచేసి సాధించిన వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర, కార్యదర్శి రావు కల్వాల, కార్యవర్గ సభ్యులందరినీ ప్రశంసిస్తూ ఇది ప్రవాసభారతీయులు ఐకమత్యానికి చిహ్నం అన్నారు. ప్రవాస భారతీయుడుగాఉన్న గాంధీ దక్షిణఆఫ్రికా దేశంనుండి మాతృదేశానికి తిరిగివచ్చి భారతదేశపు స్వాతంత్ర్య సముపార్జనలో దశాబ్దాలగా సాగించిన శాంతియుత పోరాటం చరిత్ర మరువలేని సత్యం అన్నారు. అమెరికాపర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.ఆర్.ఐ సాధికారత, సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ వారి పర్యటనలో భాగంగాఉన్న ప్రవాస తెలుగుదేశంపార్టీ నాయకులు జయరాం కోమటి, సతీష్ వేమన, సినీ నిర్మాత ఎం.ఎల్ కుమార్ చౌదరి, ప్రముఖ వ్యాపారవేత్త రాం గుళ్ళపల్లి, మహాత్మాగాంధీ స్మారకస్థలిని సందర్శించి పుష్పాంజలి ఘటించారు.

వేడుకలలో: ఎం.జి.ఎం.ఎన్.టి వవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర, బోర్డ్ సభ్యులు రావు కల్వాల, మురళి వెన్నం, రాజీవ్ కామత్, కమల్ కౌశల్, బి.ఎన్ రావు, షబ్నం మాడ్గిల్, కుంతేష్, గాంధీ మెమోరియల్ గవర్నెన్స్ బోర్డ్ సభ్యులు రాంకీ చేబ్రోలు, రాజేంద్ర వంకావాల, వినోద్ ఉప్పు, లోకేష్ నాయుడు వివిధ సంఘాల ప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.

శ్రీలంకపై భారత్ ఘన విజయం..



శ్రీలంకపై 82 పరుగులతో టీమిండియా ఘనవిజయం

హర్మన్‌ప్రీత్, స్మృతి అర్ధ సెంచరీలు

ఆస్ట్రేలియాతో కీలక పోరు

దుబాయ్: మహిళల టి20 ప్రపంచకప్ సెమీఫైనల్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత ఆటతీరుతో అదరగొట్టింది.

గ్రూప్ 'ఎ'లో భాగంగా బుధవారం ఆసియా చాంపియన్ శ్రీలంక జట్టుతో జరిగిన మూడో లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం 82 పరుగుల తేడాతో గెలిచింది. వరల్డ్ కప్ చరిత్రలో టీమిండియాకు ఇదే అతిపెద్ద విజయం. వరుసగా మూడో ఓటమితో శ్రీలంక సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (27 బంతుల్లో 52 నాటౌట్‌బీ 8 ఫోర్లు, ఒక సిక్స్), ఓపెనర్ స్మృతి మంధాన (38 బంతుల్లో 50బీ 4 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు. మరో ఓపెనర్ షఫాలీ వర్మ (40 బంతుల్లో 43బీ 4 ఫోర్లు) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడింది. అనంతరం ఛేదనలో శ్రీలంక మహిళల జట్టు 19.5 ఓవర్లలో 90 పరుగులకు ఆలౌటైంది. కవిషా దిల్హారి (21), అనుష్క సంజీవని (20), కాంచన (19) తలా కొన్ని పరుగులు చేశారు. భారత బౌలర్లలో హైదరాబాద్ అమ్మాయి అరుంధతి రెడ్డి, కేరళ స్పిన్నర్ ఆశ శోభన చెరో మూడు వికెట్లు పడగొట్టారు. తొలి పోరులో న్యూజిలాండ్ చేతిలో ఓడిన భారత్... ఆ తర్వాత వరుసగా రెండో మ్యాచ్‌లో నెగ్గి 4 పాయింట్లతో రెండో స్థానానికి చేరింది. లీగ్ దశలో ఆదివారం జరిగే తమ తదుపరి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాతో భారత జట్టు తలపడనుంది.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: షఫాలీ (సి) విష్మి గుణరత్నె (బి) చమరి ఆటపట్టు 43బీ స్మృతి మంధాన (రనౌట్) 50బీ హర్మన్‌ప్రీత్ (నాటౌట్) 52బీ జెమీమా (సి) ప్రబోధిని (బి) కాంచన 16బీ రిచా ఘోష్ (నాటౌట్) 6బీ ఎక్స్‌ట్రాలు 5, మొత్తం (20 ఓవర్లలో 3 వికెట్లకు)172. వికెట్ల పతనం: 1-98, 2-98, 3-128, బౌలింగ్: ప్రియదర్శిని 2-0-11-0బీ సుగంధిక 3-0-29-0బీ ప్రబోధిని 3-0-32-0బీ కవిషా దిల్హారి 2-0-11-0బీ ఇనోక 3-0-26-0బీ చమరి ఆటపట్టు 4-0-34-1బీ కాంచన 3-0-29-1. శ్రీలంక ఇన్నింగ్స్: విష్మి గుణరత్నె (సి) (సబ్) రాధ (బి) రేణుక 0బీ చమరి ఆటపట్టు (సి) దీప్తి శర్మ (బి) శ్రేయాంక 1బీ హర్షిత (సి) రిచా ఘోష్ (బి) రేణుక 3బీ కవిషా దిల్హారి (సి) రేణుక (బి) అరుంధతి 21బీ అనుష్క (స్టంప్డ్) రిచా ఘోష్ (బి) శోభన 20బీ నిలాక్షిక సిల్వా (సి) షఫాలీ (బి) అరుంధతి 8బీ కాంచన (సి) (సబ్) రాధ (బి) అరుంధతి 19బీ సుగంధిక (సి) రిచా ఘోష్ (బి) శోభన 1బీ ప్రియదర్శిని (సి) (సబ్) రాధ (బి) శోభన 1బీ ప్రబోధిని (సి) స్మృతి (బి) దీప్తి శర్మ 9బీ ఇనోక (నాటౌట్) 2బీ ఎక్స్‌ట్రాలు 5బీ మొత్తం (19.5 ఓవర్లలో ఆలౌట్) 90. వికెట్ల పతనం: 1-0, 2-4, 3-6, 4-43, 5-57, 6-58, 7-61, 8-65, 9-86, 10-90, బౌలింగ్: రేణుక 4-0-16-2బీ శ్రేయాంక 4-0-15-1బీ దీప్తి 3.5-0-16-1బీ అరుంధతి రెడ్డి 4-0-19-3బీ ఆశ శోభన 4-0-19-3.

యువ భారత్‌దే టెస్టు సిరీస్

ఆస్ట్రేలియా అండర్ 19 జట్టుపై ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో ఘనవిజయం తిప్పేసిన అన్‌మోల్‌జీత్, ఇనాన్

చెన్నై: ఆద్యంతం నిలకడగా రాణించిన యువ భారత్ జట్టు అదరగొట్టింది.

ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన రెండో అనధికారిక టెస్టులో భారత జట్టు ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఫలితంగా రెండు మ్యాచ్‌ల యూత్ సిరీస్‌ను టీమిండియా 2-0తో కైవసం చేసుకుంది. అంతకుముందు యూత్ వన్డేల్లోనూ ఆస్ట్రేలియాను క్లీన్‌స్వీప్ చేసిన యువ భారత్... సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేసింది. భారత బౌలర్ల ధాటికి మూడు రోజుల్లోనే మ్యాచ్ ముగియగా... బుధవారం ఒక్క రోజే 17 వికెట్లు నేలకూలడం విశేషం. ఓవర్‌నైట్ స్కోరు 142/3తో మూడో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా అండర్-19 జట్టు చివరకు 80.2 ఓవర్లలో 277 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ ఒలీవర్ పెక్ (199 బంతుల్లో 117బీ16 ఫోర్లు, ఒక సిక్స్) సెంచరీతో రాణించగా... అలెక్స్ లీ యాంగ్ (66బీ 9 ఫోర్లు) ఆకట్టుకున్నాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 166 పరుగులు జోడించి ఆదుకునే ప్రయత్నం చేశారు. ఒకసారి విడిపోయాకా ఈ జోడీ ఆసీస్ ప్లేయర్లు పెవిలియన్‌కు వరుస కట్టారు. 59 పరుగుల వ్యవధిలో ఆసీస్ చివరి 6 వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో మొహమ్మద్ ఇనాన్, అన్‌మోల్‌జీత్ సింగ్ చెరో నాలుగు వికెట్లు పడగొట్టారు. దీంతో యువ భారత జట్టుకు 215 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. దీంతో ఆస్ట్రేలియా జట్టును ఫాలోఆన్ ఆడించింది. అప్పటికే తొలి ఇన్నింగ్స్‌లో పేలవ ప్రదర్శన చేసి ఉన్న కంగారూలు... రెండో ఇన్నింగ్స్‌లో ఆ మాత్రం కూడా పోరాడలేకపోయారు. 31.3 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూలారు. మొత్తం జట్టులో ముగ్గురు ప్లేయర్లు మాత్రమే రెండంకెల స్కోరు అందుకోగలిగారు. సిమోన్ బడ్జ్ (26బీ 3 ఫోర్లు, ఒక సిక్సర్), స్టీవెన్ హెూగన్ (29బీ4 ఫోర్లు), పదకొండో స్థానంలో బరిలోకి దిగిన హ్యారీ హెూకెస్ట్రా (20 నాటౌట్‌బీ 2 ఫోర్లు, ఒక సిక్స్) తలా కొన్ని పరుగులు చేశారు. చేశామిగిలినవాళ్లంతా విఫలమయ్యారు. భారత బౌలర్లలో అన్‌మోల్ జీత్ సింగ్‌కు 5, లెగ్ స్పిన్నర్ మొహమ్మద్ ఇనాన్‌కు మూడు వికెట్లు దక్కాయి. అంతకుముందు యువ భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 492 పరుగులు చేసింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 9 వికెట్లు పడగొట్టిన అరంగేట్ర ఆఫ్ స్పిన్నర్ అన్‌మోల్‌జీత్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ మ్యాచ్‌లో అన్‌మోల్‌జీత్, ఇనాన్ కలిసి 16 వికెట్లు పడగొట్టడం విశేషం.

టూపీస్ లో హాట్ బ్యూటీ ఘాటు ఫోజులు!

బాలీవుడ్ హాట్ బ్యూటీ శామా సికిందర్ ఇన్ న్ స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నిత్యం డిజైనర్ దుస్తుల్లో శామా సెగలు నె ట్టింట చర్చకొస్తుంటాయి. ఎలివేషన్ లో తనదైన మార్క్ తప్పనిసరి ఎన్నోసార్లు ప్రూవ్ చేసింది. హీటెక్కించే ఘాటు ఫోజులతోకుర్రకారుని అలరించడం అమ్మడి ప్రత్యేకత. డిజైనర్ దుస్తులేసినా.. సంప్రదాయ దుస్తులైనా షామా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవ్వాల్సిందే. మార్కెట్ లో పోటీని తట్టుకుని నిలవాలంటే? ఆ మాత్రం తప్పదంటూ ముందుకు సాగిపోతుంది. తాజాగా మరోసారి వెకేషన్ లో భాగంగా హాట్ ఫోటోలతో నెట్టింట్లో చర్చ మొదలు పెట్టింది. ఇదిగో ఇక్కడిలా టూపీస్ దుస్తుల్లో అగ్గిరాజేస్తుంది. గ్రీన్ కలర్ పీస్ లో అమ్మడు అందాల్ని హైలైట్ చేస్తూ కెమెరాకి ఫోజులిచ్చింది. అది నడుము లోతు నీటిలో జలకాలాటలు అడుతూ కుర్ర కారును కవ్విస్తూ. స్వచ్ఛమైన నీటిలో అమ్మడు అంతే స్వచ్ఛంగా సేదతీరుతూ తనలో బ్యూటీని ప్రోజెక్ట్ చేస్తుంది. టాప్ టూ బాటమ్ తో పాటు కొన్ని క్లోజప్ షాట్స్ లో తగ్గేదేంలే! అని ప్రూవ్ చేసింది. ప్రస్తుతం ఈఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ పిక్ ని ఉద్దేశించి ఓ కొటేషన్ ఇచ్చిదండోయ్. - ఈ క్షణానికి నన్ను తిరిగి తీసుకువెళ్లండి. నా చర్మంపై సూర్యుడు, నా పాదాల వద్ద సముద్రం. ఎంతో ఆహ్లాదంగా ఉంది. వెకేషన్ రీసెట్ ఎవరికి అవసరం?%--% అంటూ రాసుకొచ్చింది. తొలి సూపర్ హీరోయిన్ వచ్చేసింది ఇక షామా కెరీర్ సంగతి చూస్తే - ప్రేమ్ అగాన్%-% సినిమాతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత - మన్ - ..-ది డెడ్లీ పార్ట్%-.. -బస్తీ-..-%దూమ్ ధడాకా%-..- కాంట్రాక్ట్ - ..-%సెక్సాహెూలిక్%-% లాంటి సినిమాల్లో నటించింది. బ్యూటీ చివరిసారిగా నటించిన %-%బైపాస్ రోడ్ - రిలీజ్ అయి మూడేళ్లు అవుతుంది. అప్పటి నుంచి కొత్త అవకాశాలేవి అందుకోలేదు.

20 ఏళ్లు అయినా అదే అందం..!



మిల్కీ బ్యూటీ తమన్నా టాలీవుడ్ లో శ్రీ సినిమాతో ఎంట్రీ ఇచ్చి దాదాపుగా 20 ఏళ్లు అవుతుంది. ఇప్పటి వరకు ఆమె అందం ఏమాత్రం తగ్గలేదు అంటూ తాజా ఫోటోలను చూస్తే అర్థం అవుతుంది. మొదటి సినిమా తో పోల్చితే ఇప్పుడు అంతకు మించి అందంగా ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎక్కువగా పాపులారిటీని సొంతం చేసుకుంది. సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎక్కువ సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ దూసుకు పోతుంది అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. బాహుబలి తర్వాత తమన్నా పనైపోయిందని అనుకుంటున్న సమయంలో ఎప్పటికప్పుడు తన క్రేజ్ ను, తన స్టార్‌డంను నిరూపించుకుంటూ వరుసగా సినిమాల్లో నటిస్తూ వస్తుంది. తాజాగా ఈ అమ్మడు స్త్రీ 2, వేద సినిమాల్లో నటించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ రెండు సినిమాల్లోనూ స్పెషల్ అప్పియరెన్స్ అయినప్పటికీ ఆ సినిమాల క్రెడిట్ ఈమె స్థాయిని మరింతగా పెంచాయి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు చూసి చాలా మంది ఫ్యాన్స్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20 ఏళ్లు కావస్తోంది, నాలుగు పదుల వయసుకు చేరువ అయినా ఇంతటి అందం ఏంట్రా బాబు అంటూ ప్రతి ఒక్కరూ షాక్ అవుతున్నారు. స్టార్ హీరోలకు ఇప్పటికీ సరి జోడీ అన్నట్లుగా అందంగా ఉన్న తమన్నా ను స్టార్ హీరోలు ఎక్కువగా పరిగణలోకి తీసుకోకున్నా ఎప్పుడు బిజీగానే ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఈమె తెలుగు లో కంటే ఎక్కువ ఇతర భాషల్లో కనిపిస్తూ ఉంది. హీరోయిన్ గానే కాకుండా ఇతర ముఖ్య పాత్రల్లో, ఐటెం సాంగ్స్ లో నటించడం ద్వారా ఈ అమ్మడు రెగ్యులర్ గా వైరల్ అవుతూనే ఉంది. ఇప్పుడు అందమైన ఫోటోలతో వైరల్ అవుతోంది. మిల్కీ బ్యూటీ తమన్నా మెరుపుల డ్రెస్ లో మెరుపులు మెరిపిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో తో అదరగొట్టిన ఈ అమ్మడు పాతికేళ్ల పడుచు అమ్మాయి మాదిరిగా ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు మరోసారి ఆమె స్థాయిని పెంచాయి అనడంలో సందేహం లేదు. టాలీవుడ్ లో సుదీర్ఘ ఇన్నింగ్స్ తో సినిమాలు చేసిన హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. ప్రస్తుతం టాలీవుడ్ లో పెద్ద సినిమాలు చేయడం లేదు, కానీ భవిష్యత్తులో వరుసగా సినిమాలు చేస్తుందనే నమ్మకం ను వ్యక్తం చేస్తున్నారు ఆమె ఫ్యాన్స్. మరి ఫ్యాన్స్ కోరుకున్నట్లుగా తమన్నా మళ్లీ బిజీ అయ్యేనా చూడాలి.

ఘాటు ఫోజుల్లో క్యూటీ బ్యూటీ లా!

ఖిలాడీ బ్యూటీ టాటూను చూశారా

తెలుగు అమ్మాయిలు హీరోయిన్స్‌గా ఆఫర్లు దక్కించుకోవడం కష్టం అనుకుంటున్న సమయంలో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ డింపుల్ హయతి. మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన గద్దలకొండ గణేష్ సినిమాలో ఐటెం సాంగ్ చేయడం ద్వారా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకున్న డింపుల్ హయతీ హీరోయిన్ గా రవితేజకు జోడీగా ఖిలాడీ సినిమాలో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా నిరాశ పరిచిన ఈ అమ్మడికి మంచి గుర్తింపు దక్కించుకుంది. సోషల్ మీడియా ద్వారా, సినిమాల ద్వారా ఏదో ఒక రకంగా వార్తల్లో ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు మరోసారి వార్తల్లో నిలిచింది. డింపుల్ హయతి తాజాగా తన టాటూను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. తనకు జంతువులు అంటే అమితమైన ఇష్టం. జంతువులతో నా ఆత్మ కమ్యూనికేట్ చేస్తుంది. నేను ఎప్పుడూ జంతువుల్లో నా స్నేహితులను వెతుక్కుంటూ ఉన్నాను. థాయ్‌లాండ్‌లోని క్రాబీ ఎలిఫెంట్ అభయారణ్యంలో ఏనుగులతో ఫోటోలు దిగి ఆ ఫోటోలను షేర్ చేశారు. అంతే కాకుండా తన కాలిపై వేసుకున్న ఏనుగు ఆకారం టాటూను షేర్ చేసింది.

చాలా స్టైలిష్ లుక్ లో డింపుల్ హయతీ కనిపిస్తుంది అంటూ నెటిజన్స్ తో పాటు ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. గత ఏడాది రామబాణం సినిమాలో నటించింది. గోపీచంద్ హీరోగా నటించిన రామబాణం సినిమాలో ఈ అమ్మడు నటించడం ద్వారా ప్రేక్షకులను అలరించింది. కానీ కొన్ని కారణాల వల్ల సినిమా నిరాశపరచడంతో ఈ అమ్మడు మళ్లీ ఆఫర్ ను సొంతం చేసుకోలేక పోయింది. అయినా సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ వస్తుంది. ఐటెం సాంగ్‌లకు ఓకే చెబుతున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని ఆశ పడుతోంది. సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎక్కువ ఆఫర్లు సొంతం చేసుకుంటుందని అంతా అనుకున్నారు. కానీ డింపుల్ హయతికి మాత్రం ఆశించిన స్థాయిలో పెద్ద సినిమాల్లో ఆఫర్లు రావడం లేదు, చిన్న సినిమాల్లో మాత్రం ఈమె నటించేందుకు ఆసక్తి చూపించడం లేదు. ముందు ముందు ఈ అమ్మడు హీరోయిన్‌గా బిజీ అవ్వాలని అంతా కోరుకుంటున్నారు. నెట్టింట మాత్రం ఈ అమ్మడి ఫాలోయింగ్ రోజు రోజుకు అందాల ఆరబోత కారణంగా పెరుగుతూనే ఉంది.



అవకాశాలు వస్తే ఒకే భాషలో కొనసాగాలి లేదంటే? మల్టీలాంగ్వేజెస్ ని టార్గెట్ చేయాలి. ఇలా చేయగల్గేది అతి కొద్ది మంది భామలే. అందులో సోనాల్ చౌహాన్ అనే యూపీ బ్యూటీ ఒకరున్నారని తప్పక గుర్తించాలి. అవును అమ్మడు కెరీర్ అలాగే ప్లాన్ చేసుకుని ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపిస్తుంది. 'జన్నత్'తో బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటుపై రెయిన్ బో టాలీవుడ్ లోనూ లాంచ్ అయింది. అటుపై నటసింహ బాలయ్య సహకారంతో అతని మూడు చిత్రాల్లో ఛాన్సులందుకుంది. అవిగాక ఇంకొన్ని తెలుగు సినిమాలు చేసింది. కానీ నటిగా ఇక్కడ బిజీ కాలేదు. అదే సమయంలో ఇతర భాషల్లోనూ అంది వచ్చిన అవకాశాలు చేజార్చుకోలేదు. కోలీవుడ్..బాలీవుడ్ లోనూ సినిమాలు చేసింది. వచ్చిన ఛాన్స్ మిస్ చేయకూడదు అన్న కోణంలో అమ్మడు ఏ భాషని విడిచిపెట్టలేదు. ఇటీవలే బెంగాలీకి వెళ్లింది. అక్కడ %-%డార్ద్%-% అనే సినిమా చేసింది. ఇలా సోనాల్ కెరీర్ లో గ్యాప్ లు లేకుండా చూసుకుంటుంది. ఆ రకంగా సోనాల్ పదేళ్లకు పైగా జర్నీని దిగ్విజయంగా పూర్తిచేసింది. అలాగే అమ్మడు సోషల్ మీడియాలోనూ అంతే యాక్టివ్ గా ఉంటుంది. కొత్త కొత్త ఫోటోలతో కుర్రకారుని ఆకర్షిస్తుంది. తాజాగా అమ్మడు మరో హాట్ పిక్ తో నెటి జనుల ముందుకొచ్చేసింది. అమ్మడు డిజైనర్ దుస్తుల్లో స్కిన్ షో హైలైట్ చేసింది. సోనాల్ అలంకరణ, మ్యాకప్ మరింత అందంగా తీర్చిదిద్దాయి. పెదాలపై సన్నని నవ్వు ఫేస్ కి మరింత గ్లోనీ తీసుకొచ్చింది. ఔట్ ఫిట్, చెవి దిద్దులు అంతే ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296